# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 266 | ఆదివారం 21-09-2025 | పేజీలు : 12 | వెల-3



**రౌడీయిజం, నేరాలు చేస్తే ఊరుకునేది లేదు**
**పల్నాడులో సీఎం చంద్రబాబు హెచ్చరిక**
**మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**
**2026 జూన్‌కు ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్**
**ఉద్యమంలా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం**
**స్వచ్ఛాంధ్ర సేవలో ఐదు కోట్ల మంది భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపు**
**చెరువు వద్ద చీపురు పట్టి చెత్త తొలగింపు**

వివరాలు 2లో



# చెత్త రాజకీయాలను ఊడ్చేస్తా

## చంద్రన్న అభయం



**అసెంబ్లీలో సీఎం ప్రకటన**
**కళ్యాణదుర్గంలోహర్షాతిరేకాలు**

నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభయమిచ్చారు. కళ్యాణదుర్గానికి నీరిచ్చే భైరవానతిప్ప ప్రాజెక్టు (బీటీపీ) కాలువల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తామని అసెంబ్లీలో ప్రస్తావించారు. దీంతో నియోజకవర్గంలో ప్రజలు, రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

2లో



# తెలంగాణ అంటేనే బతుకమ్మ

**ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల వద్ద బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు**
**సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబురాలు**
**ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి**
**ఎన్ఎసయూఐ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో వేడుకలు**

తెలంగాణ అంటేనే బతుకమ్మఅని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరి?కారెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎసయూఐ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యేలు సంబురాల్లో పాల్గొని, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం నుంచి రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలను అంబరాన్ని తాకేలా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం కళాశాలలో స్కిల్ డెవల్‌పమెంట్ నైపుణ్య శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్‌పీ వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఎన్ఎసయూఐ నాయకులు రమేష్, శివ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**తెలంగాణ పల్లెతెలుగు**



# అప్పుల ఊబిలో రాష్ట్రాలు

**దశాబ్దంలో మూడురెట్లు పెరిగిన రుణభారం**
**59.60 లక్షల కోట్ల అప్పులతో కుంగుబాటు**
**ఆందోళన వ్యక్తం చేసిన కాగ్**

2లో

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** దేశంలోని అన్ని రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. గడిచిన దశాబ్దంలోనే రాష్ట్రాల రుణభారం ఏకంగా మూడురెట్లు పెరిగిపోవడంపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) ఆందోళన వ్యక్తం చేసింది. కాగ్ తొలిసారి విడుదల చేసిన దశాబ్ద విశ్లేషణ నివేదిక ప్రకారం... 2013-14 ఆర్థిక సంవత్సరం నాటికి దేశంలోని 28 రాష్ట్రాల అప్పులు రూ.17.57 లక్షల కోట్లు ఉండగా, 2022-23 నాటికి ఈ మొత్తం రూ.59.60

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు: మంత్రి నారా లోకేశ్



**తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్**
**దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ**
**మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్**
**దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ**

వివరాలు 2లో

## ఢిల్లీలో 100కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు...



దేశ రాజధాని దిల్లీ శనివారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నగరంలోని 100కు పైగా పాఠశాలలకు ఏకకాలంలో బాంబు బెదిరింపులు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ-మెయిల్ ద్వారా వచ్చిన ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులు వెంటనే పాఠశాలలను ఖాళీ చేయించి, విస్తృత తనిఖీలు చేపట్టారు.

**శనివారం ఉదయాన్నే ఈ-మెయిల్ ద్వారా వచ్చిన హెచ్చరికలు**
**స్కూళ్లను ఖాళీ చేయించి రంగంలోకి దిగిన పోలీసులు**
**'టెర్రరైజర్స్111' గ్రూపు పనేనని అనుమానం**
**అంతా తనిఖీ చేసి ఉత్త బెదిరింపులేనని నిర్ధారణ**

2లో

## హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ ట్రంప్ ఉత్తర్వులు..
## స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



హెచ్-1బీ వీసా రుసుమును పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెలువరించిన ఉత్తర్వులపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్ర నష్టం

**భారతీయ టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న మంత్రి**
**ట్రంప్ నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీత**
**అమెరికా టెక్ కంపెనీలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని వ్యాఖ్య**

## మూడు విభాగాల్లో రాష్ట్రానికి స్కోచ్ అవార్డులు



**పోటీ పరీక్షల్లో బీసీ యువతకు ఉచిత శిక్షణకు అవార్డు అందుకున్న మంత్రి సవిత**
**డిజిటల్ టికెట్ల జారీ ప్రక్రియకు ఆర్టీసీకి..**
**పేదరిక నిర్మూలనలో విశిష్ట సేవలకు మెప్మాకు పురస్కారాలు**

2లో

# చెత్త రాజకీయాలను ఊడ్చేస్తా



“గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసిపోయింది. చెత్తపై పన్ను వేసింది. మేం అధికారంలోకి రాగానే చెత్తపన్ను తొలగించాం. ఆ చెత్తను క్లీన్ చేసే బాధ్యతను తీసుకున్నాను. రాష్ట్రంలో చెత్తనే కాదు, చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే ఊరుకునేది లేదు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వరా?ంధ్ర- స్వఛారేంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మాచర్ల చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ కార్మికులతో కలసి చీపురు పట్టి తొలగించారు. ఈ సందరరేగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని ఉద్యమంలా అమలు చేస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో ఐదు కోట్ల మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబరు 2వ తేదీ కంటే ముందుగానే 100 శాతం క్లియర్ చేశామని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సమర్థంగా పనిచేసిన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు తెలిపారు. “పిల్లలకు, వ ృద్ధులకు హాస్టళ్లు పెట్టాం. ఇక నుంచి పశువులకు వసతి ఏర్పాటు చేస్తాం. షెడ్లు వేసి పశువులను వాటిలో ఉంచి గ్రాసం అందిస్తాం. ఈ పథకానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం” అని అన్నారు.

**స్వచ్ఛాంధ్ర అవార్డులు** “సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద స ృష్టిస్తాం. చెత్త నుంచి కరెంటు, కంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్‌కు పంపిస్తున్నాం. డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రికల్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వఛతా హీ్ సవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల కోసం ఆరోగ్య, సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులు ఒక్కొక్కరికి రూ.కోటి బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్రస్థాయి, 1,421 జిల్లాస్థాయి స్వఛారేంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబరు 2వ తేదీన సఫాయి మిత్రలు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు, స్వఛ్ వలంటీర్లను ఆయా జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి” అని చంద్రబాబు అన్నారు.

**ఆడబిడ్డలకు ఎన్నో కార్యక్రమాలు** “కూటమిని 94 స్ట్రయిక్ రేట్‌తో గెలిపించారు. అది ప్రజలు చూపించిన చొరవ. అభివ ృద్ధి చేస్తానని చెప్పాను. ఆదాయాన్ని పెంచుతాను. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాను. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ఆడబిడ్డలకు తల్లికి వందనం అమలు చేశాను. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఇస్తానని మోసం చేసి, ఒక్క పిల్లవాడికే ఇచ్చారు. ఇప్పుడు ఇంటిలో ఏడుగురు పిల్లలు ఉంటే ఆ ఏడుగురికి తల్లికి వందనం వచ్చిందని చెబితే నేను చాలా ఆనందపడ్డాను. జనాభా తగ్గిపోతూ ఉంది. పిల్లలు భారం అనుకుంటున్నారు. అందుకే రూ.15,000 ఇవ్వడమే కాకుండా ఆ పిల్లల పెంపకంలో ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుంది. రాబోయే రోజుల్లో పిల్లలే ఆస్తి. 65 లక్షల మంది పిల్లలకు 10 వేల కోట్ల రూపాయలు డీబీటీ ద్వారా ఇచ్చిన కార్యక్రమం తల్లికి వందనం. ఆడబిడ్డలకు స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళలు పనులకు ఉచితంగా వెళ్లే పరిస్థితి కల్పించాను. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశాం. ఆడబిడ్డ సంరక్షణ పథకాన్ని అమలు చేశాం. మహిళల కోసం అనేక కార్యక్రమాలు ఇచ్చాం. ఉద్యోగాలు, విద్యలో ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాం. నిన్నటి వరకు 50 శాతానికి పరిమితమైన అభివ ృద్ధి వంద శాతం సాధించే పరిస్థితి వచ్చిందంటే దానికి ఆడబిడ్డల క ృషి ఉంది. మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నాం” అని చంద్రబాబు అన్నారు.

**పేదలకు ఎంతో సంక్షేమం** “రైతులందరికీ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు అందిస్తాం. పైసా అవినీతి లేకుండా 16,347 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నైపుణ్యాభివ ృద్ధి ద్వారా లక్ష మందికి ఉద్యోగాలు ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మరో తొమ్మిది లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. నెలకు రెండు రోజులలో.. ఒకటి స్వఛారేంధ్ర కార్యక్రమం, రెండోది పేదల సేవలో పాల్గొంటా. కొంత మంది మాటలు చెబుతుంటారు.. ఏమీ అమలు చేయరు. ఎటువంటి చరిత్ర ఉండదు. చరిత్ర రాయాలన్నా.. చరిత్ర తిరిగి రాయాలన్నా నాకే సాధ్యం’ అని అన్నారు.

**త్వరలో సంజీవని ప్రాజెక్టు** “ప్రజలు మానసిక అనారోగ్యానికి గురవుతున్నారు. యోగా డే ద్వారా 30 రోజులు యోగా శిక్షణ ఇచ్చాం. 3.20 లక్షల మందితో విశాఖలో నిర్వహించిన యోగా రికార్డు సాధించింది. త్వరలోనే సంజీవని ప్రాజెక్టును ప్రారంభిస్తున్నాను. యూనివర్సల్ హెల్త్ తీసుకొస్తాను. దీనిలో ధనిక, పేద తేడా లేకుండా అందరికి రూ 2.50 లక్షల బీమా చేయిస్తాం. పేదవారి అందరికీ ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు ఆరోగ్య ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. నాడు హనుమంతుడు సంజీవని ఔషధం తీసుకొొచ్చి లక్ష్మణుడుని కాపాడారు. పేదల ఇంటి దగ్గరనే వైద్యం అందించే విధంగా సంజీవనిని అమలు చేయబోతున్నాం. 2047కు ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ ఉండాలన్నదే లక్ష్యం. రానున్న నాలుగే?ళ్లలో 31 నుంచి 37 శాతానికి గ్రీన్ కవర్ పెంచాలి. స్వఛమైన గాలి కోసం చెట్లు పెంచే బాధ్యత మనందరిది” అని చంద్రబాబు అన్నారు.

**మాచర్లకు చంద్రబాబు వరాలు** “చాలా కాలం తర్వాత మాచర్లకు స్వాతంత్ర్యం వచ్చింది. ఎన్నికల ముందు వరకు మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. గతంలో ఇక్కడ చాలా అరాచకాలు జరిగాయి. రాయలసీమలో ముఠాలు లేకుండా చేశాను. పల్నాడులో ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి.. రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదు. చరిత్రలో నియంతలకు పట్టిన గతే ఇక్కడి నేతలకు పట్టింది. ఇకనైనా ఆ నేతలు పద్ధతులు మార్చుకోకపోతే వారిని ప్రజాస్వామ్యం క్షమించదు. మాచర్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం. పల్నాడు జీవనాడి వరికపూడిశెల.. 60 ఏళ్ల చిరకాల కోరికను సఫలీక ృతం చేసే బాధ్యత తీసుకుంటాను. 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఇక్కడకు మిరప బోర్డును తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా. వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేస్తా. పల్నాటి ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తాం” అని చంద్రబాబు ప్రకటించారు. అంతకుముందు వైద్య శిబిరాన్ని సందర్శించారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు.

**రెండు బంగారు కుటుంబాల దత్తత** చంద్రబాబు సమక్షంలో రెండు బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. మాచర్ల 11 వార్డుకు చెందిన బత్తుల నీలావతిని బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. పీ4 కింద దత్తత తీసుకోవడానికి కేసీపీ సంస్థ మార్గదర్శిగా నిలిచింది. మాచర్లకు చెందిన షేక్ నజీరున్‌ను మరో బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. దుర్గికి చెందిన విత్తన కంపెనీ యజమాని యాగంటి వెంకటేశ్వర్లు మార్గదర్శిగా నిలిచారు. ఆ కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వారి పిల్లలను చదివించాలని మార్గదర్శులకు సూచించారు.

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు: మంత్రి నారా లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు” అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

## హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ ట్రంప్ ఉత్తర్వులు.. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



వాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయని విమర్శించారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని ప్రశ్నించారు. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలతో సంబంధాల విషయంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలతో మోదీ వైఖరి సరిగా లేదని విమర్శించారు. అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ట్రంప్ నిర?యంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్ద ఎత్తున ప్రభావం ఉందని అన్నారు. ట్రంప్ నిర?యంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మురీతపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్ తగ్గితే భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందని అన్నారు. హెచ్-1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికంగా ఉన్నారని వివరించారు.

## ఢిల్లీలో 100కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు.

చివరకు ఇవన్నీ ఉత్తి బెదిరింపులేనని తేలడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం 6:10 గంటల సమయంలో ‘టెర్రరైజర్స్111’ అనే గ్రూపు నుంచి పలు పాఠశాలలకు ఈ-మెయిల్స్ అందాయి. ‘మీ భవనంలో బాంబులు పెట్టాం.. స్పందించకపోతే విపత్తు తప్పదు’ అనే సబ్జెక్ట్‌తో ఈ మెయిల్స్ పంపారు. గతంలోనూ ఇదే గ్రూపు నుంచి ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ సమాచారం అందిన వెంటనే దిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళాలు రంగంలోకి దిగాయి. ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), క ృషా? మోడల్ పబ్లిక్ స్కూల్, సీఆర్‌పీఎఫ్ పబ్లిక్ స్కూల్, నజఫ్‌గఢ్‌లోని మాతా విద్యా దేవి పబ్లిక్ స్కూల్‌తో పాటు అనేక పాఠశాలలకు బ ృందాలు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను, సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాఠశాల ప్రాంగణాలను క్షుణ?ంగా తనిఖీ చేసిన తర్వాత ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. “మేము స్కూళ్లలో పూర్తిస్థాయిలో సోదాలు నిర్వహించాం. ఎలాంటి ప్రమాదకర వస్తువులు దొరకలేదు” అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై పాఠశాలల వద్దకు చేరుకోవడంతో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రజల్లో భయాందోళనలు స ృష్టించేందుకే ఈ బెదిరింపులకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై దర్యాప్తు ప్రారంభించారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

**ఎన్ హెచ్ ఆర్ సి. కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా ఇటిక్యాల స్వరూప నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**-కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్**




**జమ్మికుంట సెప్టెంబర్ 20,, (పల్లె వెలుగు** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా జమ్మికుంటకు చెందిన ఇటిక్యాల స్వరూపను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందించారని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందరరేగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన ఇటిక్యాల స్వరూప మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు ప ృథ్వీరాజ్, హరీష్, రాజశేఖర్, అరవిందరెడ్డి, తిరుపతి, రాజేశం, జిల్లా అధ్యక్షులు ప్రణయ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు తదితరులకు ఆమె క ృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని జిల్లాలో సంస్థ బలోపేతం కోసం చేస్తానని ఆమె తెలిపారు. ఈ సంధర్బంగా హుజురాబాద్ మండల అధ్యక్షురాలు తాళ్లపెల్లి దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి సబ్బని మాధవి, సువర?, కొడిమ్యాల పవన్ కుమార్, ఆకునూరి గణేష్, హుజరాబాద్ పట్టణ అధ్యక్షురాలు మల్లెల సరిత, జమ్మికుంట మండల నాయకులు ఆరే వసంత, హేమలత, మౌనిక, సైదాపూర్ మండల నాయకులు భూలక్ష్మి, తలారి రాము, కవిత తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# అప్పుల ఊబిలో రాష్ట్రాలు

లక్షల కోట్లకు చేరింది. అంటే.. పదేళ్లలో 3.3 రెట్లకు పైగా పెరిగింది. ఆయా రాష్ట్రాల బడ్జెట్‌లో ఎక్కువ మొత్తం రుణాల చెల్లింపులు, వడ్డీలకే పోతోంది. జీఎస్డీపీతో పోల్చితే 2013-14లో 16.66 శాతంగా ఉన్న రుణాలు 2022-23 నాటికి దాదాపు 23 శాతానికి పెరిగాయి. ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖ కార్యదర్శుల సమావేశంలో కాగ్ అధిపతి కె.సంజయ్ మూర్తి ఈ వివరాలు విడుదల చేశారు. కొన్ని రాష్ట్రాలు భారీగానూ, మరికొన్ని పరిమితికి లోబడి రుణాలు తీసుకుంటున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి.. పంజాబ్ అప్పులు-జీఎస్డీపీ నిష్పత్తి అత్యధికంగా 40.35 శాతం నమోదు చేసింది. ఆ తర్వాత స్థానాల్లో నాగాలాండ్ (37.15%), పశ్చిమబెంగాల్ (33.70%) ఉన్నాయి. ఈ నిష్పత్తి తక్కువ నమోదైన రాష్ట్రాలుగా ఒడిసా (8.45%), మహారాష్ట్ర (14.64%), గుజరాత్ (16.37%) నిలిచాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాల మొత్తం అప్పు దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమని కాగ్ తెలిపింది. 2023లో ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బిహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు తాము తెచ్చిన రుణాల్లో కొంతభాగాన్ని మూలధన వ్యయానికి బదులుగా రెవెన్యూ లోటు తీర్చడానికి ఖర్చు చేశాయి. ఏపీ, పంజాబ్‌ల్లో మూలధన వ్యయం నికర రుణాల్లో వరుసగా 26 శాతం, 17 శాతంగా మాత్రమే ఉంది. ఇక హిమాచల్‌ప్రదేశ్, హరియాణా ప్రభుత్వాలు సేకరించిన రుణాల్లో సగమే మూలధన ప్రాజెక్టులకు కేటాయించాయి. నిర్వహణ ఖర్చుల కోసం కాకుండా పెట్టుబడుల కోసమే అప్పులు సేకరించాలన్న ‘గోల్డెన్ రూల్’ను ప్రభుత్వాలు ఉల్లంఘిస్తున్నాయని కాగ్ నివేదిక వెల్లడించింది.

**కేంద్రానిది నిర్బంధ సమాఖ్యవాదం: కాంగ్రెస్** రాష్ట్రాల స్వాతంత్ర్యాన్ని హరించి, వాటిని మున్సిపాలిటీల స్థాయికి తగ్గించడం ద్వారా కేంద్రం నిర్బంధ సమాఖ్యవాదానికి పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయంటూ కాగ్ విడుదల చేసిన నివేదికపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సుర్జేవాలా శనివారం ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సమాఖ్య విధానం ఇంతకుముందెన్నడూ లేనంత ఒత్తిడిలో ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రాల అప్పుల భారం దశాబ్దంలో మూడు రెట్లు పెరిగిందని, ఇప్పుడు జీఎస్టీ సెస్, ఏకపక్ష సుంకాలతో అవి ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న అప్పులు, తగ్గుతున్న ఆదాయాలతో ఈ ప్రమాదం రెట్టింపైందని తెలిపారు. సహకార సమాఖ్యవాదం, అధికార వికేంద్రీకరణకు ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హస్తగతం చేసుకోవడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

## మూడు విభాగాల్లో రాష్టానికి స్కోచ్ అవార్డులు

మెరుగైన పనితీరు కనబరిచినందుకు మూడు విభాగాల్లో రాష్ట్రానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు లభించాయి. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో ఏపీ బీసీ సంక్షేమ శాఖకు బంగారు స్కోచ్ అవార్డు వరించింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు. స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 1,674 మందికి, ఆన్‌లైన్ ద్వారా మరో 4,774 మందికి ఉచిత శిక్షణ అందజేశామని వెల్లడించారు. వీరిలో 246 మంది మెగా డీఎస్సీలో టీచర్లుగా ఎంపికయ్యారన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్ని పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామని ప్రకటించారు. అమరావతిలో ఐదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామని, విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందని సవిత తెలిపారు. కాగా డిజిటల్ టికెట్ల జారీ ప్రక్రియను విజయవంతంగా అమలుపరచడం ద్వారా ఆర్టీసీ ‘స్కోచ్’ అవార్డును గెలుచుకుంది. సంస్థ వైస్‌చైర్మన్, ఎండీ ద్వారకా తిరుమలరావు తరపున సంస్థ చీఫ్ ఇంజనీర్ (ఐటీ) వై.శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు. సంస్థకు అవార్డు రావడం పట్ల ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) జి.వి.రవి వర్మ అభినందనలు తెలియజేశారు. ఇక పేదరిక నిర్మూలనలో విశిష్ట సేవలకు ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాకు స్కోచ్ ప్లాటినం అవార్డు ప్రదానం చేసింది. మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ ఈ అవార్డును స్వీకరించారు. మెప్మా సంస్థ పట్టణ పేదరిక నిర్మూలనకు చేపడుతున్న వినూత్న పథకాలకు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మెప్మా క ృషికి గుర్తింపుగా 9 అవార్డులను స్కోచ్ సంస్థ ప్రదానం చేసింది.

**రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు ఉత్తమ అవార్డు** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సెంట్రల్ సిల్క్ బోర్డు ‘మేరా రేషమ్- మేరా అభిమాన్’ పేరుతో చేపట్టిన కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించినందుకు రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖకు ఉత్తమ అవార్డు లభించింది. అవార్డును శనివారం బెంగుళూరులో కేంద్ర జౌళి శాఖ సంయుక్త కార్యదర్శి పద్మినీ సింగ్లా, సభ్య కార్యదర్శి శివకుమార్, కేంద్ర పట్టు మండలి సభ్యుడు.. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నుంచి రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల డైరెక్టర్ శ్రీనివాసులు అందుకున్నారు. ‘మేరా రేషమ్- మేరా అభిమాన్’ కార్యక్రమం ద్వారా ఏపీలో పట్టు పురుగుల ఉత్పత్తిని పెంచడానికి, కొత్త రైతులతో మల్బరీ సాగుకు అవకాశం ఏర్పడిందని శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఈ ఏడాది రెండోసారి ఉత్తమ అవార్డు పొందింది.

# చంద్రన్న అభయం

సొంత నిధులు వెచ్చించి బ్రహ్మసముద్రం మండలం పడమటికోడిపల్లి సమీపాన బీటీపీ కాలువ పనులు పునఃప్రారంభించారు. అవి శరవేగంగా సాగుతున్నా యి. ఈ నేపథ్యంలో సీఎం అసెంబ్లీలో ప్రకటించడంతో కాలువ పనులు జోరందుకోనున్నాయి.

**భైరవానతిప్పకు జవసత్వాలు** గత వైసీపీ ప్రభుత్వం బీటీపీ కాలువ పనులను గాలికొదిలేసింది. ఐదేళ్లలో గంప మట్టి కూడా తీయలేదు. కూటమి అధికారం చేపట్టగానే పెండింగ్ పనులపై ద ృష్టి సారించింది. తాజాగా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసే జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం పనులను సీఎం అసెంబ్లీలో ప్రస్తావించడంతో ఊపందుకోబోతున్నాయి. గుమ్మఘట్ట మండలంలోని భైరవానతిప్ప ప్రాజెక్టు కింద 12 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎగువన కరా?టక రాష్ట్రం వేదవతిపై నాలుగు చెక్‌డ్యాంలు నిర్మించడంతో ఈ ప్రాజెక్టుకు వరద తగ్గిపోతూ వచ్చింది. ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. జీడిపల్లి నుంచి క ృషా?జలాలను తరలించాలని గతంలోనే టీడీపీ ప్రభుత్వం నిర?యించింది. 2018 అక్టోబరులో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా గరుడాపురం వద్ద పనులకు శంకుస్థాపన చేసి రూ.968 కోట్లు కేటాయించారు. బెళుగుప్ప, కళ్యాణదుర్గం, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల పరిధిలో భూసేకరణకు రూ.120 కోట్లు కేటాయించారు. కాలువ పనులు వేగంగా చేపట్టారు. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు.

**50 వేల ఎకరాలకు సాగునీరు** జీడిపల్లి-భైరవానతిప్ప ఎత్తిపోతల పథకంలో 14 లిఫ్టుల ద్వారా 114 చెరువులకు నీరు అందించాలనేది లక్ష్యం. వీటిలో 79 పెద్ద, 36 చిన్న చెరువులు ఉన్నాయి. చెరువులు నింపడంతోపాటు ఆయాప్రాంతాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలున్నాయి.

**కర్షకుల ఆశలు నెరవేరుస్తాం** నియోజకవర్గంలోని 114 చెరువులను క ృషా?జలాలతో నింపి, కర్షకుల ఆశలను నెరవేరుస్తాం. ఇదే నా ప్రధాన ఆశయం. భైరవానతిప్ప ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ నుంచి క ృషా?జలాలు తీసుకొస్తాం. ఆ దిశగా ఇప్పటికే పనులన్నీ జోరుగా సాగుతున్నాయి. సాగు, తాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. అసెంబ్లీలో కూడా సీఎం చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టు కాలువ పనులను ప్రస్తావించడంతో ఇక్కడున్న రైతులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



# కుందునది వద్ద శనివారం జరుగుతున్న జీవాల సంతను ఎత్తివేయాలి. సిపిఐ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాలలోని పాత రాణి, మహారాణి థియేటర్ల దగ్గర కుందూ నది పక్కన శనివారం పూట జరిగే జీవాల సంతను ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు . అనంతరం మాట్లాడుతూ కుందూ నది పక్కన జీవాల సంత శనివారం , శనివారం జరుగుతూ ఉంటుంది. కుందూ నదిపై దశాబ్దాల కాలం నాడు ఒక పాత వంతెన నిర్మించినారు. అది ఇప్పుడు శిధిలావస్థకు చేరింది. ఆ వంతెన పై ఎస్ ఆర్ వి సి. నందమూరి నగర్, వైయస్సార్ నగర్, రాయమార్పురం, పులిమద్ది ,మునగాల , పోలూరు ఇలా అనేక గ్రామాల నుండి ఆ వంతెన పై రాకపోకలు సాగిస్తూ ఉంటారు . శనివారం వచ్చిందంటే జీవాల సంత వల్ల అక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనదారులు పాదచారులు గంటలగొద్ది ఆ వందన పై నిలిచిపోవడం జరుగుతుంది. ఆ వంతెన దశాబ్దాల కాలం నాటిది కాబట్టి ఎక్కువ తూకం పడితే ఎక్కడ కూలిపోతుందో అని ట్రాఫిక్ జామ్ అయిన వాహనదారులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని వంతెన పై నిలుచోవడం జరుగుతుంది .ఆ వంతెన పై ఉద్యోగానికి పోయేవారు స్కూళ్లకు వెళ్లేవారు కూలి పనులకు పోయేవారు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు. కొన్ని సందరాలేలో ట్రాఫిక్ క్లియరెన్స్ అయిన తర్వాత తిరిగి ఇండ్లకు కూడా వెళ్లడం జరుగుతుంది . పక్కన కొత్తగా నిర్మిస్తున్న వంతెన ఏళ్లు గడుస్తున్నా కూడా ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తి చేయలేకపోతున్నారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు అక్కడ శనివారం జరిగే జీవాల సంతను ఎత్తివేసి ట్రాఫిక్ లేని దగ్గర దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న వంతెనను త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు .


# కర్నూలులో పోలీసుల ఆధ్వర్యంలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే "స్వర? ఆంధ్ర – స్వఛ ేఆంధ్ర" కార్యక్రమం భాగంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ కార్యాలయాలు, జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్, సర్కిల్ పోలీస్ స్టేషన్లు, పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి స్టేషన్ ఆవరణలు, ఆఫీసు ప్రాంగణాల్లో చెత్త తొలగింపుతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి ప్రాంగణాలను శ్రమదానం చేశారు. ఈ సందరరేగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, "మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారు. పర్యావరణాన్ని కలుషితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమైంది. ఈ రోజు తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, అనేక మంది పోలీసులు చురుకుగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు సామాజిక బాధ్యతను ముందుంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్షణికా వేశం పరలోక ప్రయాణం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20:** సామాన్య మధ్యతరగతి కుటుంబాలను ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. దీనికి తోడు కుటుంబ తగాదాలు కూడా వేధిస్తూ ఉండటంతో సామాన్య మానవులు ఒత్తిడికి గురవుతూ క్షణికావేశంలో తమ నిండు నూరేళ్ల జీవితాన్ని ముగించుకుంటూ పరలోకానికి ప్రయాణం అవుతున్నారు. తమను నమ్ముకున్న కుటుంబాలను అనాధల్ని చేస్తూ మానసికంగాను ఆర్థికంగాను క ృంగిపోయేలా చేస్తున్నారు. తండ్రులను కోల్పోయి కొంతమంది, తల్లులను కోల్పోయి మరి కొంతమంది పిల్లలు ఆదరణ కోల్పోతూ బేలగా,బిత్తర చూపులు చూస్తూ, అమాయకంగా జీవిస్తున్న సంఘటనలు సమాజంలో కోకొల్లలుగా జరుగుతూ ఉన్నాయి. క్షనికావేశానికి గురయ్యే ముందు తామేం చేస్తున్నామో అన్న విషయం గురించి క్షణం కూడా ఆలోచన చేయకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వాలుకోసం ఎంతో క ృషి చేస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, తరచూ గ్రామాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటూ ఉండటం సర్వ సాధారణంగా జరుగుతూ ఉండటం విచారించదగ్గ విషయం. వారం రోజులకు క్రితం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన పాపిశెట్టి రాయలవర్మ (20) అనే యువకుడు ఇంట్లో తల్లితో ఘర్షణ పడి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని నిండు నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేసుకున్నాడు. భోజనం గ్రామానికి చెందిన సుమంత్(20) అనే యువకుడు కన్నతండ్రి తాగుడుకు బానిసయ్యాడని తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా ఈర్నపాడు గ్రామంలో బత్తుల కేశవ(35) అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొని మ ృతి చెందాడు. ఇం దుకు కుటుంబ తగాదాలే కారణమని తెలుస్తోంది. తమ ఇంటి పక్కనే ఉన్న రెండు సెంట్లు స్థలాన్ని ఇతరులకు అమ్మి సొంత ఇంటిని కొనుక్కోవాలని కుటుంబ సభ్యులు ఆశించారు. ఆ స్థలాన్ని ఇతరులకు అమ్మినట్లుగా కూడా తెలుస్తోంది. స్థలానికి సంబంధించిన సొమ్మును తనకే ఇవ్వాలని కేశవ పట్టు పడినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలోనే కుటుంబంతో ఘర్షణ పడి కేశవ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే భార్య భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్ళిపోయిందని ఆ కారణంగా మనస్థాప%శీ% చెందిన కేశవ ఆత్మహత్య చేసుకున్నాడని మరో కథనం కూడా వినవస్తోంది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో బండి ఆత్మకూరు మండలంలో పురుషులలో పురుషులతోపాటు మహిళలు కూడా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తరచూ జరుగుతూ ఉండటం ఆందోళన కలిగించే విషయం. బాల్య వివాహాలు, కుటుంబ తగాదాలను పరిష్కరించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ మనస్విని అనే పేరుతో ప్రత్యేకంగా ఇటీవలే పోలీస్ స్టేషన్లలో పోస్టర్లను ఆవిష్కరించారు. కుటుంబంలో తగాదాలు ఏర్పడిన సందరాల్లో పోలీస్ మహిళా శిశు సంక్షేమ శాఖ లు సంయుక్తంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ తగాదాలను పరిష్కరించాలన్నది మనస్విని యొక్క ముఖ్య ఉద్దేశం. కుటుంబ తగాదాలు పోలీస్ స్టేషన్ కు రాక ముందే గ్రామాలలో ప్రత్యేకంగా పోలీసు, మహిళ శిశు సంక్షేమ శాఖలు సమావేశాలు నిర్వహిస్తే పేద మధ్యతరగతి కుటుంబాల జీవన విధానంలో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఆ దిశగా రెండు శాఖలకు చెందిన అధికార యంత్రాంగం ఆలోచించి ప్రయత్నాలు చేస్తారని ఆశిద్దాం.

## అంగన్వాడికేంద్రాన్ని పరిశీలించిన నందవరం తాసిల్దార్

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20** నందవరం మండలంలోనీ కనకవీడు గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను తహసిల్దార్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరును తప్పనిసరిగా ఉండేటట్టు చూడాలని పిల్లలకు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయం పరిశీలించి నోటు పాటలను గుర్తించి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని అంగన్వాడి టీచర్లకు సూచనలు ఇచ్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెమో జారీ చేయాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రాల్లోనీ పౌష్టికాహార నిల్వలను పరిశీలించారు.తర్వాత ఆయన కనకవీరుడు స్వఛరేద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ రఘునాథ్,ఏపీవో శ్రీనివాసులు,వెలుగు రాఘవేంద్ర,క ృష?మూర్తి, విఆర్ఓ రవి, టిడిపి గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, టిడిపి బూత్ కన్వీనర్ హనుమంతు,ఈరన్న,గుండు లింగ,డీలర్ ఈరన్న,మునుస్వామి,దుబ్బన్న,నరసింహులు, సామిల్,రాము,తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి ఓంకారంలో నవరాత్రి ఉత్సవాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి అలంకారములు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం వారిచే పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అలంకారములు అత్యంత వైభవంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 22న రాజరాజేశ్వరి దేవి, 23న శ్రీ బాంత్రీ పురసుందరి దేవి, 24 గాయత్రి, 25న శ్రీ అన్నపూరా?దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న శ్రీ లలితా దేవి, 28న వన దేవతా దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవి, అక్టోబర్ 1న మహిషాసుర మర్దనీదేవి, 2న ఉమామహేశ్వరి దేవి రూపాలతో అలంకారములు ఏర్పాటు చేసి పూజలను నిర్వహించడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందరరేగా నంద్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రతిరోజు ఓంకార పుణ్యక్షేత్రానికి బస్సులను నడుపుతారని ఆయన తెలిపారు. దసరా నవరాత్రులలో భక్తులందరూ పాల్గొని పూజలు నిర్వహించి గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి క ృపకు పాత్రులు అవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ వివరించారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీవాణి.



**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా నంద్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీవాణి కలిశారు . అనంతరం మంత్రి ఎన్ ఎం డి ఫారుక్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చే ప్రజలకు సమస్యలను పరిష్కరించే విధంగా పాలన అందించాలని తెలియజేశారు.

# శ్రీశైలం దేవస్థానం చైర్మన్‌గా పోతుగుంట రమేష్ నాయుడు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా బీజేపీ సీనియర్ నాయకుడు పోతుగుంట రమేష్ నాయుడు నియమితులయ్యారు. ఆయన నియామకంపై పార్టీ శ్రేణులు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాకు చెందిన పోతుగుంట రమేష్ నాయుడు, గతంలో జిల్లా బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. ఆయనకు ఆధ్యాత్మికతతో పాటు దేవాలయాల పరిపాలనపై మంచి అవగాహన ఉంది. ఈ సందరరేగా నంద్యాల జిల్లా, కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి మాట్లాడుతూ, రమేష్ నాయుడు గారి నాయకత్వంలో శ్రీశైలం క్షేత్రం నూతన వైభవాన్ని సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామివారి ఆశీస్సులతో, శ్రీశైలం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా పునర్వైభవం సాధిస్తుందని మా పూర్తి విశ్వాసం" అని ఆయన అన్నారు. రమేష్ నాయుడు నియామకం శ్రీశైలం అభివ ృద్ధికి ఒక సరికొత్త అధ్యాయమని బీజేపీ నాయకులు అభివరి?స్తున్నారు. దేవాలయాల పరిపాలనపై ఆయనకు ఉన్న పట్టు, క్షేత్ర పరిధిలోని సమస్యలపై ఆయన అవగాహన శ్రీశైలం సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని ఆకాంక్షిస్తున్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన చంద్రన్న . మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని , రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు శుభవార్త చెప్పిందని. ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని నిర?యించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవడంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని స్పష్టం చేసిందని తెలిపారు . కర్నూలు ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని , ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు అన్నారు . ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేసిందని, ఇందుకు రూ.3,700 కోట్లు ఖర్చు చేసిందన్నారు . మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు . పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని, ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు . కోకో గింజలకు కిలోకు రూ.50 లు చెల్లించిందని , దీనికోసం రూ.50 కోట్లు ఖర్చు చేసిందన్నారు . కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ. 50లు నష్టపరిహారం, ఎకరానికి రూ.5,000 ఇచ్చేందుకు నిర?యించిందని, ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించిందని, అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చేందుకు నిర?యం తీసుకుందన్నారు . అంతేకాకుండా ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్దరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రిషన్లు రైతులకు అందిస్తోందని, ధాన్యం కూటమి కోనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని తెలిపారు . గత ప్రభుత్వం పెట్టిన 1670 కోట్ల బకాయిలను కూడా చెల్లించిందన్నారు . యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివ ృద్ధి పథంలో నడిపిసస్తుందని , అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ అండగా నిలబడిందన్నారు .

**ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యం.** జగన్ రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.2– రూ.4 వరకూ పడిపోయి రైతులు రోడ్డెక్కిన సందరాలు ఎన్నో వచ్చాయన్నారు . క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని అన్నారు . రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దైన్యస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేసిందన్నారు . ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికాడేగాని వీసమంతా కూడా చేయ్యలేక మడం తిప్పాడని , మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాల్సిందని రైతులు హెచ్చరిస్తే కూడా జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాసాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదని అన్నారు . 2016లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వం అన్నారు . 2018లో 9,740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు. కానీ జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గరా సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడు జగన్ రెడ్డి అన్నారు . 2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని . ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు పడిపోయాయని ఉల్లి రైతుకు కన్నీళ్లే మిగిలాయి అని అన్నారు . రైతుల కష్టాలను అర్థం చేసుకోని జగన్ రెడ్డి మాటలకే పరిమితమై నిలువునా రైతును ముంచేసాడు అన్నాడు . కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందని . రైతు శ్రమకు గౌరవం ఇచ్చి, వారికి న్యాయమైన ధరలు రావడానికి క ృషి చేస్తుందన్నారు . పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని , వర్షాభావం, ప్రక ృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పిస్తోందని అన్నారు . కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివ ృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుపోతుందన్నారు.

# పరుగులు తీస్తున్న వరద నీరు.

## హౌసింగ్ బోర్డ్ లో భయం.- శరవేగంగా వరద నీరు .




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణం లోనీ రామక ృష్ణ పీజీ కళాశాల దగ్గర ఉన్న శ్యామ్ కాలువకు వరద నీరు చేరుకుంది. శని వారం 1.30 నిమిషాలకు వరదనీరు బ్రిడ్జి నీ తాకింది. ఇదే వరద ఉద ృతి కొనసాగితే గంట లోపల పైకి ఎక్కి రాకపోకలను నిలిపి వేసే పరిస్థితి ఉందని స్థానికులు అంచనా. అంతే గాక కాలువ ప్రక్కన ఉన్న హౌసింగ్ బోర్డ్ వాసులకు వరద ముప్పు ఉంటుందని అంచనా. గతం లో ఇబ్బంది పడడంతో వరద ఉద ృతి నీ ఇప్పటినుంచే తగ్గించే ప్రయత్నం చేయాలని స్థానికులు గోవింద రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి కౌన్సిలర్ దేశం సులోచన కు ఫిర్యాదు చేశారు. నేను వస్తున్నానని మాజీ కాన్సిలర్ దేశం సుధాకర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ.




**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వఛ్ే ఆంధ్ర– స్వఛ్ే దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ ఆఫీస్ ఎస్ డి పి ఓ ఆఫీసుల యందు మరియు హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కానారేన్స్ హాల్ పరిసరాలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వఛ ేఆంధ్ర స్వఛ ేదివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించి చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వఛ ేఆంధ్ర – స్వఛ ేదివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశు భ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వఛతేపై అవగాహన కల్పించడానికి తమ వంతు క ృషి చేస్తామని తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లోని కొరటమాది గ్రామంలో స్వరా?ంధ్ర స్వఛ ేఆంధ్ర కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించ బడుతున్న "స్వరా?ంధ్ర స్వఛ ేఆంధ్రా కార్యక్రమం" లో భాగంగా మూడవ శనివారం కొరటమద్ది గ్రామంలో విస్త ృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఈ ఓ ఆర్ డి మహేందర్ రెడ్డి, స్వయంగా పాల్గొని శ్రమదానం నిర్వహించారు. వీరితోపాటు సచివాలయం సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశ వర్కర్లు గ్రామ టిడిపి గ్రామ టీడీపీ నాయకులు కె. క ృష?మ ఆచారి కె. సుకుమార్ ఆచారి, టి. రాఘవేంద్ర, ఉపాధి హామీ ఫుల్ అసిస్టెంట్ మరియు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పచ్చదనం పెంపుకు కృషిచేయాలి






## ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో పచ్చదనం పెంపుకు కృషిచేయాలని, ప్రతి ఒక్కరూ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.. శనివారం స్వరా?ంధ్ర - స్వఛ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కృష?గిరి మండల కేంద్రంలో నిర్వహించిన "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ (%+తీవవఅ-ూఅనప్ట్రతీఖ్రాతీఖుసవంప్ట%)" అనే థీమ్ ర్యాలీ లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వరా?ంధ్ర - స్వఛ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు...ఇందులో భాగంగా జనవరి నెలలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్" అనే థీమ్ తో, ఫిబ్రవరి నెలలో "సోర్స్ రిసోర్స్" మార్చి నెలలో "సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధిస్తాం" ఏప్రిల్ నెలలో "ఎలక్ట్రానిక్ వేస్ట్ చెక్" మే నెలలో "బీట్ ది హీట్" జూన్ నెలలో "నీరు మీరు" జూలై నెలలో "ప్లాస్టిక్ కాలుష్యంనుకు అంతం", ఆగస్టు మాసంలో "వర్షాకాల పరిశుభ్రత (%వీశీఅంశీశీఅ ఎవస్త్రఅవఅవ%)" ఇప్పుడు సెప్టెంబర్ నెలలో "గ్రీన్ ఏపీ" అనే నినాదంతో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలను, మొక్కలు నాటే కార్యక్రమాలను చేస్తున్నామన్నారు.. జిల్లాలో అటవీ విస్తీర?ం 7 శాతం మాత్రమే ఉందని, అందువల్ల ఈ విస్తీరా?న్ని 50 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం నిర?యించిందన్నారు.. ముఖ్యంగా ఈ సంవత్సరం ప్లాంటేషన్ డ్రైవ్ కింద 5 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు.. ఇంకా అదనంగా 5 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. జిల్లాలో పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ పరిరక్షణ తో పాటు కాలుష్యం తగ్గుతుందని, భూగర్భ జలం రీఛార్జ్ అవుతుందన్నారు.. కాబట్టి మొక్కలు అందరూ నాటాలని, నాటిన మొక్కల్ని సంరక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు.. డయేరియా,మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. హ్యాండ్ వాష్ చాలా ముఖ్యమని, వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా పిల్లలకి మంచి అలవాట్లు నేర్పించాలన్నారు. రోడ్ల మీద చెత్త పడేయడం వల్ల, అది మట్టిలోకి చేరి విషపూరితమైన కెమికల్స్ గా మారుతాయన్నారు..భావి తరాల కోసం పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. ప్రతి ఒక్కరు వారి ఇళ్లల్లో ఉండే చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా వేరుచేసి పెట్టాలన్నారు..ఇంటి ఇంటికి చెత్త సేకరణ కొరకు సిబ్బంది వచ్చినపుడు వారికి అందచేయాలని ప్రజలకు సూచించారు.. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా చెత్తను వర్మీ కంపోస్ట్ గా తయారుచేసి, ఆ వర్మీ కంపోస్ట్ ను రైతులు వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు..అలాగే ప్లాస్టిక్ ను వాడకూడదని, ప్లాస్టిక్ బ్యాగ్ ల బదులుగా జూట్ బ్యాగులను వాడాలని, ప్లాస్టిక్ బాటిల్స్ స్థానంలో స్టీల్ బాటిల్స్ లో నీటిని తాగాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఈ జిల్లాలో వలసల సమస్య ఎక్కువగా ఉందన్నారు.. గుంటూరు, బెంగళూరు, హైదరాబాదు రాష్ట్రాల్లో పని దొరుకుతుందని వెళ్తున్నారని, వెళ్ళే సమయంలో పిల్లలను కూడా తీసుకొని వెళుతున్నారని, అందువల్ల పిల్లల చదువు దెబ్బతింటుందన్నారు.. పిల్లలు బాగా చదువుకుంటూనే మంచి స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు... కాబట్టి పిల్లలు స్కూల్స్ కి వెళ్లేలా చూడాలన్నారు. ఆడపిల్లలో చాలామందికి రక్తహీనత ఉంటుందని, కాబట్టి స్కూల్స్ లో టీచర్స్ చెప్పిన విధంగా ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రం,, పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, రోడ్ల మరమ్మతులు చేయించాలని, కటారికొండలో బీసీ హాస్టల్ ఏర్పాటు తదితర సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చారని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు.. అదే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా నలుగురు చిన్నారులకు అన్న ప్రాసన చేశారు... కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, తహసిల్దార్ ప్రకాష్, సర్పంచ్ వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నబీ సాయబ్, జడ్పీటీసీ సుహాసిని,పాల్గొన్నారు ..





# స్వచ్ఛ నంద్యాల లక్ష్యానికి ప్రతి ఒక్కరి కృషి అవసరం.







## పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలి. జిల్లాలో 529 లొకేషన్లలో మొక్కలు నాటేందుకు శ్రీకారం. పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ .

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లాను స్వఛ్ఛ్ నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణం మున్సిపల్ పరిధిలోని భీమవరం రోడ్డు డంప్ యార్డ్ లో నిర్వహించిన స్వరా?ంధ్ర, స్వఛరేధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ జిల్లాను స్వఛరేహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరం అన్నారు. ప్రజలందరూ స్వఛ్ఛ్ఆంధ్ర%--%స్వఛ్ఛ్దివస్ కార్యక్రమాలలో భాగస్వాములై చురుకుగా పాల్గొనాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల సమీపంలోని చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వఛ్ఛ్ఆంధ్ర%--%స్వఛ్ఛ్దివస్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలసికట్టుగా కృషి చేస్తే నంద్యాల పరిశుభ్రతలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలో పచ్చదనం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పట్టణ వాసులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారని, ఆ విధానం ఆగేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వారిపై మున్సిపల్ అధికారులు అపరాధ రుసుములు విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, మురికినీరు రోడ్లపైకి రాకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నంద్యాల జిల్లా శుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో ముందంజలో నిలవాలని, ఈ లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో 17 ఎకరాల డంపింగ్ యార్డ్ ఉందని, ఇందులో ముందు భాగంలోని ఆరు ఎకరాలలో 500 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల కుక్కలు, నంద్యాల పట్టణంలో దాదాపు 2000 వీధి కుక్కలు ఉన్నాయని, వీటి వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంతానోత్పత్తిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పట్టణ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటే మాత్రమే స్వఛ్ఛ్నంద్యాల లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజలందరిచే స్వఛరేధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి ఫరూక్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు.

## పేద రోగులకు పెద్ద ఉపశమనంగా సీఎం రిలీఫ్ ఫండ్

**రావులపాలెం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 20** పేద రోగులకు పెద్ద ఉపశమనంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక 20 దఫాలుగా రూ. 4.14 కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు.ఈ నెలలోనే మూడోసారి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 12 మందికి రూ.7,60,216లు,రావులపాలెం మండలానికి చెందిన 18 మందికి రూ.16,70,855లు, కొత్తపేట మండలానికి చెందిన 14మందికి రూ.8,08,854లు, ఆలమూరు మండలానికి చెందిన 20మందికి రూ.11,46, 755లు, ఒక ఎల్వోసీ రూ.80 వేలు మొత్తం 65 మందికి రూ.44,66, 680లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ



కార్యక్రమంలో ఆకుల రామకృష?, గుత్తుల రాంబాబు, ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్,కూసంపూడి రామకృష?ంరాజు,గనిశెట్టి వీరేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం, -పర్యావరణాన్ని కాపాడుదాం

### ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మరియు సర్పంచ్ కత్తి సుజాత




**ఒంటిమిట్ట సెప్టెంబర్ 21** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వరా?ంధ్ర, స్వఛ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహించారు అందులో భాగంగా శనివారం ఒంటిమిట్ట గ్రామంలోని సర్పంచ్ కత్తి సుజాత మొక్కలు నాటి మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడు ఆరోగ్యంగా జీవించవచ్చని పర్యావరణ పరిరక్షణ కొరకై నా వంతు మొక్కలు పెంపకం కొరకై కృషి చేశా అని ప్రతి ఒక్కరూ పర్యావరణం పెంచేందుకు మొక్కలు నాటాలని తెలిపారు. జడ్పీటీసీ ముద్దు కృషా?రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామ గ్రామాన ప్రతి మూడవ శనివారం పరిశుభ్రత ప్రగతికి సోపానం దిశగా ఇలాంటి మహోత్తమైన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిమాణం అని భవిష్యత్తు తరాల భద్రత కోసం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఏపీఓ శివ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నివాస స్థలాల్లోకి వరద నీరు..

### స్పందించిన టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మజారా గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురంలో ఇళ్లల్లోకి వరద నీరు చేరి స్థానికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. నల్లమల్ల అడవి ప్రాంతానికి అనుకొని ఉన్న ఆంజనేయపురం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు చేరిందని గాజులపల్లె టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డికి స్థానికులు తెలిపారు. శనివారం జేసీపీ మిషన్ సహాయంతో నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి
### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, అధికారులు




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 20** పట్టణ గ్రామాలలో స్వరా?ంధ్ర స్వఛ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వరా?ంధ్ర స్వఛ్ఛ్ఆంధ్ర కార్యక్రమం అందులో భాగంగా మూడో శనివారం ఆదోని మండలం లోని మండగిరి పంచాయతీలో కూటమి నాయకులు చేపట్టారు ఈ సందర్భంగా అధికారులు కూటమి కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మీనాక్షి నాయుడు , బీజేపీ నాయకుడు విట్ట రమేష్ కూటమి నాయకులు కలిసి మొక్కలు నాటారు గ్రామ ప్రజలతో కలిసి స్వరా?ంధ్ర స్వఛ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించారు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు %ష%చెట్లు నాటుకోవాలని చెట్ల వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు అలాగే తమ ఇంటి చుట్టూ మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## బాల అకాడమి పాఠశాలలో ముందస్తుగా ఘనముగా దసరా సంబరాలు.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణములోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో 20-09-25 తేదిన అనగా శనివారము ముందస్తుగా దసరా సంబరాలను ఘనంగా జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయదశమి మన మందరికి విజయాన్ని, శుభాలను అందించాలని ముందు తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దుర్గాదేవి, సరస్వతీదేవి, కాళికాదేవి మొదలైన దేవతల వస్త్రాలంకరణలతో సంప్రదాయకంగా విచ్చేసి, అందరినీ అబ్బురపరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా రచయిత "సుబ్రహ్మణ్య శాస్త్రి " జయంతి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణానికి చెందిన శతాధిక పుస్తక రచయిత, ప్రముఖ కవి కీ.శే. శ్రీ గొట్టిముక్కల సుబ్రమణ్య శాస్త్రి జయంతి కార్యక్రమం నంద్యాల భారతి సీడ్స్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నంది రైతు సమాఖ్య సలహాదారు విశ్రాంత శాస్త్రవేత్త డా. రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ సాహిత్య సంఘాల ప్రతినిధులు ,కవులు సుబ్రమణ్య శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ సహదేవుడుమాట్లాడుతూ నంద్యాల కీర్తి కిరీటంలో సుబ్రహ్మణ్య శాస్త్రి పేరు చిరస్థాయిగా ఉంటుందని శతాధిక గ్రంథాలు రాయడం వలన తెలుగు సాహితీ చరిత్రలో నంద్యాల ప్రముఖ స్థానంలో నిలిచిందన్నారు. సూరన సారస్వత సంఘం కార్యదర్శిగా 40 సంవత్సరాలు కొనసాగిన శాస్త్రి గారు నంద్యాల పట్టణంలో అనేక సాహితీ కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ శాస్త్రి నంద మహాకావ్యం, రేనాటి సూర్యచంద్రులు, నంద్యాల సమగ్ర చరిత్ర లాంటి పుస్తకాలు రాసి సాహితీ ప్రియుల హృదయాలలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా శాస్త్రి గారి సోదరుని కుమారుడైన రాఘవేంద్ర శర్మను సత్కరించారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ నంద్యాల సాహితీ చరిత్రలో దిగ్గజం లాంటి సుబ్రహ్మణ్య శాస్త్రితెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రచయిత కొప్పుల ప్రసాద్ ఎం.ఎండి. రఫీ, సుబ్రహ్మణ్య శాస్త్రి గారి జీవిత విశేషాలను తో కవితల రూపములో వినిపించారు. ఈ కార్యక్రమంలో కుందూ సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ కిషోర్ కుమార్ నంది రైతు సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం వి. కృషా?రెడ్డి, కోఆర్డినేటర్ ఓబుళపతి. సముద్రాల మనోహరు,రేవనూరు జయరాం రెడ్డి , కైలాస నాథ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మయ్య, రచయితలు ,కవులు, రైతులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్లో పెడుతున్న బార్ అండ్ రెస్టా రెంట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ సెంటర్లో పెడుతున్న బార్ అండ్ రెస్టారెంట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు నంద్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి చింతలయ్య మాట్లాడుతూ నంద్యాల సలీం నగర్ యందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్లో బార్ అండ్ రెస్టారెంట్ పెట్టాలని చూడడం, పెట్టాలని భావించడం అక్కడ ఆ యొక్క బారు రెస్టారెంట్ పెట్టడం వలన అక్కడ ఉన్నటువంటి ప్రజలకు అసౌకర్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. కావున బార్ అండ్ రెస్టారెంట్ ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాము అన్నారు . అక్కడ మున్సిపల్ ఆఫీసు మరియు హాస్పిటల్స్ కాలేజీలో అన్ని ఉన్నాయి కావున ముఖ్యంగా మన నంద్యాల న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి .ఫారుక్ మరియు ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ వారు కలెక్టర్ ఈ యొక్క బార్ గురించి పునరాలోచించి అక్కడ బార్ నిర్మాణం జరగకుండా చేయాలని, చెప్పి అక్కడున్న మైనార్టీ సోదరులు అక్కడున్న వ్యాపారస్తులు అందరికీ కూడా అసౌకర్యంగా ఉంటుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము అని తెలిపారు. కనుక ఈ యొక్క బార్ ని అక్కడి నుంచి వేరే చోటికి ఎక్కడికైనా మార్చుకోవాల్సిందిగా కోరుచున్నాము అని తెలిపారు . అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు రాత్రివేళ ప్రజలు తిరుగుతుంటారని ఈ యొక్క బారు అక్కడ ఉండడం వలన ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు అసౌకర్యాలు జరుగుతాయని చెప్పి ప్రతి ఒక్కరూ అక్కడ ఉన్న వ్యాపారస్తులు గాని ప్రతి ఒక్కరు కూడా వ్యతిరేకిస్తున్నారు. కావున కూత వేటు దూరంలో మున్సిపల్ ఆఫీసు అక్కడ ఉండడం వల్ల ప్రతి ఒక్క ఉద్యోగికి అక్కడికి వచ్చు వారికి అసౌకర్యంగా ఉంటుందని ఏర్పడుతుందని చెప్పారు . ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ వారిని అక్కడ పెట్టకూడదని చెప్పి తెలియజేసుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనంద్యాల డిసిసి జిల్లా అధ్యక్షులు పబ్బతి అబ్రహం, సలాం భాష, ఉస్మాన్ భాష, శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బన్నీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్18** హొళగుంద మండలం దేవరగట్టు గ్రామంలో జరుగనున్న బన్నీ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం గ్రామంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, నేరనికి, తండా, కొత్తపేట గ్రామాల ప్రతినిధులు, పోలీసు శాఖ, వైద్య, మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, దేవరగట్టు బన్నీ ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో మంది భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనే సాంప్రదాయ కార్యక్రమం. గతంలో ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గాయాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. అయితే ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణ నష్టం జరగకుండా, గాయాల సంఖ్య కూడా తగ్గేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు ప్రజలకు భద్రతా సూచనలు, శాంతియుత వాతావరణంలో పాల్గొనడం పై అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య సదుపాయాలు తాత్కాలిక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని. అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లు సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు బందోబస్తు భక్తుల రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి పూట భద్రత కోసం ప్రత్యేక పోలీసులు మోహరించాలి అని తెలిపారు. బన్నీ ఉత్సవం ఒక సంస్కృతిక ఉత్సవం మాత్రమే గాక ప్రజల ఐక్యతకు ప్రతీక. ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, భద్రతను కాపాడే విధంగా సహకరించాలి. గ్రామ పెద్దలు, యువకులు ముందడుగు వేసి భద్రతా చర్యలకు మద్దతు ఇవ్వాలని, అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఉత్సవం విజయవంతం అయ్యేలా చూడాలి అని సూచించారు. అంతకముందు దేవరగట్టు గ్రామం నుండి కొత్తపేట రోడ్డు స్థల ప్రాంతాలను అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత, గ్రామీణ నీటి సరఫరా శాఖ డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జునయ్య, విద్యుత్ శాఖ ఏ.ఈ ఓబులమ్మ, వైద్య అధికారి డాక్టర్ న్యూటన్, డాక్టర్ బిందు మాధవి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## బాల అకాడమీ పాఠశాల నందు ఘనంగా నీలం రంగు ఆక్టివిటీ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక బాల అకాడమీ పాఠశాల నందు నేడు అనగా 20/9/2025 శనివారము నీలం రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందంతో ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నీలం రంగు దుస్తులు వేసుకొని నీలం రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతీయ జెండాలోని అశోక ధర్మ చక్రం నీలం రంగులో ఉంటుందని అన్నారు. నీలం ఆకాశం మరియు సముద్రం రెండింటిని సూచిస్తుందని మరియు బహిరంగ స్థలాలు స్వేఛ్ఛ అంతర్బుద్ధి, ఊహా విస్తరణ ప్రేరణ మరియు సున్నితత్వంతో సంబంధం కలిగి ఉంటుందని ,నీలం రంగులోతు, విశ్వసనీయత, విశ్వాసం, జ్ఞానం స్థిరత్వం స్వర్గం మరియు మేధస్సు యొక్క అర్థాలను సూచిస్తుందని తెలిపారు . నీలం రంగు సానుకూలంగా మనసు మరియు శరీరాన్ని శాంతి పరచడం మరియు ప్రశాంతతను మరియు అనుభూతి కలిగించే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది నీలం రంగు సహాయపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవి లత , చిన్నారులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో మొక్కలు నాటిన సిబ్బంది



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20** : స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా శనివారం బండి ఆత్మకూరు మండలంలో ని సచివాలయాలలోని ఆవరణలో సిబ్బంది పారిశుధ్య పనులను చేపట్టి మొక్కలు నాటారు. బి కోడూరు గ్రామంలో ప్రత్యేక అధికారిగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీకి చెందిన నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. నారాయణపురం ఎర్రగుంట్ల ఏ కోడూరు గ్రామాలలోని కార్యదర్శులు శేషు కుమారి,ఆయేషా, భార్గవిల ఆధ్వర్యంలో స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో మురుగు కాలువలో పేర్కొనిపోయి ఉన్న మట్టిని హరిత రాయబారుల తో తొలగించే పనులను చేపట్టారు. బండి ఆత్మకూరులో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ తాసిల్దార్ పద్మావతమ్మ ఇన్చార్జి ఎంపీడీవో రామకృషా?వేణి ఏవో శ్యామలమ్మ పంచాయతీ కార్యదర్శి అక్బర్ పాల్గొని ఫల లసాయాన్ని ఇచ్చే మొక్కలు నాటారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా అధికారుల నియమించి స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన చాలామంది స్వఛరేద స్వఛ్ఛ దివస్ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. కొన్ని గ్రామాలలోని ప్రత్యేక అధికారులు వచ్చాం పోయాం అనే రీతిలో వ్యవహరించారు.

## 3వ రోజుకు చేరిన నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.

### ఓటీపి విధానాన్ని రద్దు చేయాలి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె శనివారం 3వ రోజుకు చేరుకుంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్, హబీబ్, నాగలక్ష్మి దేవి, సత్యం, అస్లాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ జన్మదినం పురస్కరించుకుని మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ సేవా కార్యక్రమాలను ఉధృతం చేసింది. సెప్టెంబర్ 17న ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2న గాంధీ జయంతి వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగాల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కర్నూలులో బీజేపీ శ్రేణులు భారీగా మొక్కలు నాటారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత** జిల్లా అధ్యక్షులు రామకృష? సూచనల మేరకు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శారదకుమారి ఆధ్వర్యంలో శివదత్తానగర్‌లోని పట్నం సెంటర్ వద్ద ఈ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడటం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రవితేజ, ధనలక్ష్మి, చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ పర్యావరణం పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని బీజేపీ నాయకులు తెలిపారు.

## ఎరువుల పంపిణీని పర్యవేక్షించిన తహసిల్దారు,ఏవో



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20:** బండి ఆత్మకూరు మండలంలో ఎరువుల పంపిణీ ని తహసిల్దార్ పద్మావతమ్మ,వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. రామాపురం నారాయణపురం గ్రామాలలో ఎరువుల పంపిణీ ని పర్యవేక్షించారు. మండలంలోని రామాపురం జి లింగాపురం నారాయణపురం గ్రామాలలో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎరువుల కోసం గొడవ పడకుండా నూతనంగా స్లాట్ పద్ధతిని తీసుకొని వచ్చామని అన్నారు. రైతులను గ్రూపులుగా విభజన చేసి గంటకు పదిమంది చొప్పున రైతులను విభజన చేసి టోకెన్ సిస్టం ఇవ్వడం జరిగిందని తెలిపారు ఇచ్చిన తర్వాత వారికి స్లాట్ ప్రకారం యూరియా అందించడం జరుగుతుందని అన్నారు అవసరం మేరకు యూరియా పంపిణీ చేస్తామని రైతులు అ ధైర్య పడవద్దు అని వారు విజ్ఞప్తి చేశారు. రామాపురం పంచాయతీ కార్యాలయంలో రైతులకు యూరియాను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఈశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక చక్రధర్ రెడ్డి,ఎంపీఈవో శకృనాయక్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## పాలేరు వాగును పరిశీలించిన తహశీల్దార్.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం ఎంసీ ఫారం గ్రామ సమీపంలోని పాలేరు వాగు శుక్రవారం అర్ధరాత్రి నల్లమల అడవి ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మహానంది-బోయలకుంట్ల మెట్ట రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులకు అంతరాయం ఏర్పడింది.శనివారం మహానంది తహసిల్దార్ పీ.రమాదేవి పాలేరు వాగును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. పాలేరు వాగు ఉధృతి దృష్ట్యా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు.నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున పాలేరు వాగు దాటి ప్రయత్నం చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.పాలేరు వాగు ఉధృతి వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చుట్టుపక్కల గ్రామాల విఆర్ఓ లను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఈ ఓ ఆర్డి నాగేంద్రుడు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణతో సకల సంపదలు

### తొగడ్చేడులో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**పాణ్యం, సెప్టెంబర్ 20, పల్లె వెలుగు:** గో సంరక్షణతో సకల సంపదలు సమకూరుతాయని, భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత ఉన్నతమైన స్థానం కల్పించబడినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తొగడ్చేడు గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రముఖ సంస్కృత పండితులు,వ్యాఖ్యాత, ధర్మ ప్రచారకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు భాగవతంపై ప్రవచించారు. భాగవతంలోని అనేక ఘట్టాలను భక్తులకు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృషా?రెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, యారాశి రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, తులసమ్మ,విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, దేవమ్మ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి: గౌరు జనార్దన్ రెడ్డి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్, రామప్రియ నగర్ (జూన్ 25): మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాణ్యం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 19వ వార్డులోని రామప్రియ నగర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులకు 9 రకాల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మొక్కలతో ప్రతి ఇంటిపై మిద్దె తోటలను పెంచడం ద్వారా స్వఛమైన కూరగాయలు పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కవలం విద్య మాత్రమే మన జీవితాలను మార్చగలదు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల లో ఈరోజు ప్రిన్సిపాల్ కరీముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆల్ మేవా గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైజ్, రిటైర్డ్ ఎంఈఓ ఎస్ వెంకటరమణ, ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ పాషా ల ఆధ్వర్యంలో తబస్సుం అనే విద్యార్థినికి, అమెరికా నుండి రామాయణం శ్యామ్ అనబడే ఎన్ఆర్ఐ 25వేల రూపాయల చెక్కును తన స్నేహితులు , ఎస్ ఎండి అబులైస్,ఎస్వి రమణ ద్వారా పంపించగా వారు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో తబస్సుం కి అందజేయడం జరిగింది. 2007లో పదవ తరగతి చదివిన పిదప తబసుమ్ తల్లిదండ్రులు ఆమెకు ఆళ్లగడ్డ కు చెందిన బైక్ మెకానిక్ మహబూబ్ బాషా తో వివాహం చేశారు. ఆవిడకు ఇప్పుడు ఐదుగురు పిల్లలు. ఆవిడ భర్త, తాను చదువుకోలేదు కాబట్టి తన భార్య చదువుకోవాలి, అనే సంకల్పంతో ఆళ్లగడ్డ నుంచి నంద్యాలకు కుటుంబాన్ని తెచ్చుకొని 2023 నుండి ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో రెండేళ్లు గట్టి సంకల్పంతో చదివించారు. తబస్సుమ్ 16 ఏండ్లు విద్యకు దూరంగా ఉన్నా, జిల్లా టాపర్ గా నిలిచారు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీనివాసులు గతంలో తబస్సుం గురించి చదువుల తల్లి అనే శీర్షికన ఒక ఆర్టికల్ ను తమ పత్రికలో ప్రచురించడం జరిగింది. మహబూబ్ బాషా తన భార్యతో టిటిసి చేయించి, డిగ్రీ చేయించి సివిల్స్ కు ప్రిపేర్ చేయాలని సంకల్పం లో ఉండగా, దురదృష్టవశాత్తు విధి వక్రీకరించి తబస్సుం భర్త ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని కూడా ఆంధ్రజ్యోతి విలేకరి అయిన శ్రీనివాసులు తమ పత్రిక లో "సరస్వతీ పుత్రికకు శోకం" శీర్షికన ప్రచురించారు. తబస్సుమ్ విషాదాన్ని తన మిత్రుడు అబులైస్ ద్వారా తెలుసుకున్న ఎన్ ఆర్ ఐ రామాయణం శ్యామ్ సహృదయం తో స్పందిస్తూ తబస్సుం టీటీసీ చదువుకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. తబస్సుమ్ , కళాశాల ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం రామాయణం శ్యామ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి బీదరికం అడ్డుకాదని, ఆ అల్లాతలా ఏదో ఒక విధంగా తన సహాయం పంపిస్తాడని, కాబట్టి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని వక్తలు అన్నారు.

# ఆదోని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా ఆదూరి విజయ్ కృష్ణ నియామకం సందర్భంగా సంబరాలు



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 20** ఆదోని మార్కెట్ యార్డుకు వైస్ చైర్మన్‌గా నియమితులైన బిజెపి నాయకులు ఆదూరి విజయ్ కృష? ఈ రోజు ఆదోనిలోని వారి స్వగృహం నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. మిఠాయిలు పంచుకోవడం, టపాకాయలు పేల్చడం, శుభాకాంక్షలు తెలుపుకోవడం వంటి ఆనందోత్సవాలు జరిగాయి. అనంతరం కిలిచినపేటలోని పంచయస్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందరరేగా ఆదోని మార్కెట్ యార్డ్ నూతన వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష? మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన మార్కెట్ యార్డ్ వ్యవస్థను పునరుద్ధరిస్తామని, రైతులకు న్యాయం జరిగేలా, అడ్డుకున్న అభివృద్ధి పూర్తి చేసేలా మార్కెట్ యార్డ్ కమిటీ కృషి చేస్తుందని, రైతుల కళ్లల్లో ఆనందం కనిపించేలా నిజాయితీగా పని చేస్తామని, మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరియు మీనాక్షినాయుడు, మల్లప్ప ధన్యవాదాలు తెలిపారు. తనతో పాటు కమిటీలో నియమితులైన బిజెపి, తెలుగుదేశం, జనసేన నూతన డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమాకాంత్, శ్రీనివాస ఆచారి, చంద్ర. నాయకులు వాల్మీకి సాయి ప్రసాద్, జిందే సాయి కుమార్, సాకరే రాఘవేంద్ర, ధను, రసూల్, ఎమ్మార్పీఎస్ నాయకులు అనిల్, రవి, కేశవ్, శంకర్, నరసింహులు, కాశి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 20** ఆదోని పట్టణ శివారులో రాయనగరకు ఏసోబు పట్టణంలో పెయింటర్ పనిచేస్తూ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు కింద 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు మృతునికి భార్య, ఒక కూతురు ఉంది ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబంలో తీవ్రవిషాదం నెలకొంది ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తక్షణమే పదివేల రూపాయలు సహాయం చేశాడు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప చేతుల మీదుగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దానం, రత్నం, యేసు, భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# దుర్వేసిగ్రామంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని దుర్వేసి గ్రామంలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం లో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు.స్వర?ంద్ర - స్వఛరేంద్ర కార్యక్రమం లో భాగంగా దుర్వేసి గ్రామం నందు పరిసరాలను చీపురుతో శుభ్రపరుస్తూ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుందని అదేవిధంగా మొక్కలు నాటడం వలన మానవజాతి మునగడకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్యక్రమం ప్రవేశపెట్టిన కేంద్ర మరియు రాష్ట్ర అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. గడివేముల మండలం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లో టీడీపీ నాయకులు పాణ్యం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అంగజాల క్రిష? యాదవ్ గారు. పాణ్యం మార్కెట్ యార్డ్ చేర్మెన్ శ్రీమతి.అంగజాల గీత . వైస్ సర్పంచ్. పోతిరెడ్డి రామక్రిష? రెడ్డి .టీడీపీ మహిళా అధ్యక్షురలు హైమావతిమ్మ,, రామసుబ్బారెడ్డి. గోపాల్ రెడ్డి.. కుమార్ రెడ్డి సచివాలయం సిబ్బంది గ్రీన్ అంబాసిడర్స్.ప్రజలు పాల్గొన్నారు

# ఈవ్ టీజింగ్ కు పాల్పడితే సమాచారం అందించండి.

**శక్తి యాప్ ఉపయోగించే విధానం,ప్రయోజనాలపై అవగాహన.**
**నంద్యాల పట్టణ కేంద్రంలోని మధు నర్సింగ్ కళాశాలలో ప్రస్తుత చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.- మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం .**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం నంద్యాల పట్టణ కేంద్రంలోని బొమ్మలసత్రం వద్దగల మధు బీఎస్సీ నర్సింగ్ కళాశాల నందు ప్రస్తుత చట్టాలపై, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది. ఈ సంధరరేగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎలాంటి క్లిష' సంధారాలు వచ్చిన ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు. ఏదైనా కొత్త ప్రదేశం వెళ్లినప్పుడు అక్కడ వన్ స్టాప్ వాట్సాప్ సాయం కోరే శక్తి యాప్ లోని ఫీచర్స్ వివరించారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రించాలంటే స్వీయనియంత్రణ కలిగి ఉండాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

**ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయాలని అన్నారు.** ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930,ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 డయల్ చేయాలని తెలిపారు. చిన్నపిల్లల రక్షణ మరియు భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.

# బన్నీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 20** హొళగుంద మండలం దేవరగట్టు గ్రామంలో జరుగనున్న బన్నీ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం గ్రామంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, నేరనికి, తండా, కొత్తపేట గ్రామాల ప్రతినిధులు, పోలీసు శాఖ, వైద్య, మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, దేవరగట్టు బన్నీ ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో మంది భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనే సాంప్రదాయ కార్యక్రమం. గతంలో ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున గాయాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. అయితే ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణ నష్టం జరగకుండా, గాయాల సంఖ్య కూడా తగ్గేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు ప్రజలకు భద్రతా సూచనలు, శాంతియుత వాతావరణంలో పాల్గొనడం పై అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య సదుపాయాలు తాత్కాలిక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని. అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లు సిద్ధంగా

**ఉండే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు.పోలీసు** బందోబస్తు భక్తుల రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి పూట భద్రత కోసం ప్రత్యేక పోలీసులు మోహరించాలి అని తెలిపారు. బన్నీ ఉత్సవం ఒక సంస్కృతిక ఉత్సవం మాత్రమే గాక ప్రజల ఐక్యతకు ప్రతీక. ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, భద్రతను కాపాడే విధంగా సహకరించాలి. గ్రామ పెద్దలు, యువకులు ముందడుగు వేసి భద్రతా చర్యలకు మద్దతు ఇవ్వాలని, అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఉత్సవం విజయవంతం అయ్యేలా చూడాలి అని సూచించారు. అంతకముందు దేవరగట్టు గ్రామం నుండి కొత్తపేట రోడ్డు స్థల ప్రాంతాలను అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత, గ్రామీణ నీటి సరఫరా శాఖ డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జునయ్య,విద్యుత్ శాఖ ఏ.ఈ ఓబులమ్మ, వైద్య అధికారి డాక్టర్ న్యూటన్, డాక్టర్ బిందు మాధవి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం, స్వచ్ఛత మనందరి భాద్యత

## స్వచ్ఛత హి సేవ ర్యాలీతో పరిశుభ్రతకు పునాదులు.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 20** ఆదోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నుండి "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం భాగంగా శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. పట్టణ పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ ర్యాలీలో ఆదోని టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరి,మల్లప్ప,మారుతి నాయుడు, కృష?మ్మక మాన్వి దేవేంద్రప్ప, మరియు టిడిపి పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, మున్సిపల్ కమిషనర్ కృష?, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, మరియు పట్టణ ప్రజా ప్రతినిధులు అలాగే వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అడవి బాట కాదండోయ్ విద్యార్థులు వెళ్లే బడిబాట వర్షం వస్తే విద్యార్థుల ప్రయాణం ప్రమాదమే



**దొర్నిపాడు సెప్టెంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** అడవి దారిని తలపించేలా దర్శనమిస్తున్న ఈ బాట అడవి బాట కాదండోయ్ విద్యార్థులు బడికి వెళ్లేబడిబాట ,ఈ రహదారి ఎక్కడో లేదు ఆర్ అండ్ బి రోడ్డు సమీపంలో పోలీస్ స్టేషన్కుఎదురుగా ఉన్న జడ్పీ పాఠశాలకు ఏర్పాటుచేసిన ప్రహరీ గోడ ప్రక్కన గ్రామంలోనికి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన సిసి రోడ్డు ,రహదారికి ఒక ప్రక్క పంట కాలువ మరో ప్రక్క లోతైన కాలువ లాంటి గుంత ఉండడంతో రోడ్డు కు ఇరువైపులా ముళ్లపొదలు ఉండడంతో నడిచి వెళ్లేందుకు నరకంగాఉంది, గ్రామంలోనికి వెళ్లాలంటే రెండే దారులు ఒకటి ఆర్సి వద్ద మరొకటి పాఠశాల పక్కనుండి గ్రామంలోనికి ప్రజలు ,వ్యవసాయ వాహనాలు ఇతర వాహనాలు వెళ్లేందుకు ప్రభుత్వం సిసి రోడ్డు ఏర్పాటు చేసింది, కానీ రహదారికి ఇరువైపులా ముళ్ళ పొదలు ఉండడంతో వాహనదారులను దాటుకొని విద్యార్థులు వెళ్లాలంటే కంప చెట్లుకళ్ళకు తగిలి ప్రమాదలకు గురికావాల్సిందే, కేసీ కెనాల్ నుండి గ్రామం గుండా పొలాలకు సాగునీరు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన వంక వ్యర్థపదార్థాలతో నిండి ఉండడంతో చిన్నపాటి వర్షం వచ్చిన కుందూను తలపించేలా ఉండడంతో విద్యార్థులు బడులకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారు, వ్యర్థాలు ముళ్ళ పొదలను తొలగిస్తే నీటి నిలువ ఉండకుండా విధావిధిగా ప్రవహిస్తుందని ప్రజలు అంటున్నారు

# పెద్ద దేవళాపురంలో బిజెపి సేవా కార్యక్రమం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలోని ఏకశిలా అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం పరిధిలో శనివారం బిజెపి సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందరరేగా సేవా ప్రత్యక్ష వారిలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాలలో భాగంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంజనేయ స్వామి దేవస్థానం పరిసరాల్లో పరిసరాలను పరిశుభ్రం చేసే పనిని చేపట్టారు. మండల సేవా పక్షోత్సవాల ఇన్చార్జి మేడ మురళీధర్ మండల కన్వీనర్ చింత నాగేశ్వరరావు స్వఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సూచన మేరకు కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ లు మీనిగే శ్రీనివాసరెడ్డి,ధనుంజయ రెడ్డి, బండపల్లి నాగేశ్వరరావు,కేతేపల్లి చంద్రశేఖర్, భాస్కరరావు శివరాజ్ నాయక్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఉన్నతమైన ఆరోగ్యం



**పాణ్యం, సెప్టెంబర్ 20, పల్లె వెలుగు:** ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన ఉన్నత జీవనం సాధ్యమని మండల ఎంఈఓ సుబ్రహ్మణ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వరా?ంధ్ర స్వఛ౯ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రోగ్రాం నిర్వహించాలి. అందులో భాగంగా ప్రకృతి పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను,హరితాంధ్రప్రదేశ్ పై అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో శనివారం "స్వరా?ంధ్ర స్వఛ౯ఆంధ్ర ప్రోగ్రాం" గ్రామ నోడల్ ఆఫీసర్, ఎంఈఓ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయరాం రెడ్డి, సచివాలయ సిబ్బంది, మద్దూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,సచివాల ఆవరణములో వివిధ రకాలైన పండ్ల మొక్కలు నీడనిచ్చే మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం హైస్కూలు విద్యార్థుల ద్వారా ర్యాలీ నిర్వహించడం జరిగినది.

# ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి చేస్తున్నారు.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర?యం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర?యంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

# అనధికార నిర్మాణాలను గుర్తించండి



ప్రతి సచివాలయ పరిధిలో ముగ్గురు సభ్యులతో బృందం

ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలోని సచివాలయాల వారీగా అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను గుర్తించి, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం ఆయన నగరపాలక కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో, సచివాలయ స్థాయి బృందాలతో సమీక్ష నిర్వహించారు. ప్లానింగ్, అమెనిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్, అమెనిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ అప్రూవల్ ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? లేక విరుద్ధంగా ఉందా అనేది చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, విరుద్ధంగా ఉన్న నిర్మాణ వివరాలను పట్టణ ప్రణాళిక విభాగానికి పంపాలని ఆదేశించారు. వాటిపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. అదనపు ఫ్లోర్లు, అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు, తీసుకున్న చర్యలు వంటి అంశాలతో భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై కూడా నివేదిక ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఇందులో నిర్లక్ష్య వైఖరి తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్ సుబ్బన్న, డీసీపీ వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.



## పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బాల బాలికలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కోడుమూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీపీయూ సోషల్ వర్కర్ నరసింహులు మాట్లాడుతూ, బాలికలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు 2012లో ఈ చట్టం వచ్చిందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా 'ఈ–బాక్స్'లో ఫిర్యాదు చేయవచ్చని, వేధింపులకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చని ఆయన వివరించారు. అనంతరం ఔట్రీచ్ వర్కర్ శ్వేత కీర్తి మాట్లాడుతూ, నేరాలకు గురైన పిల్లలను బాలల న్యాయమండలి ముందు ప్రవేశపెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన ఆలూరు ఎమ్మెల్యే

### నియోజకవర్గంలో ఉన్న సమస్యలను కలెక్టర్ కు విన్నవించిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి.



**ఆదోని పండవెలుగు సెప్టెంబర్ 20** ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సిరి మర్యాద పూర్వకంగా కలిసిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అదేవిధంగా కలెక్టర్ ఆలూరు నియోజకవర్గ సమస్యలను తెలపడం జరిగింది. ధనాపురం నుంచి హెుళగుందరోడ్డు బాగులేక ప్రయాణకులు చాలా ఇబ్బంది పడుతున్నారని వేసే రోడ్డు కూడ ధనపురం నుంచి హాలుగుంద వరకు పూర్తిగా తొందరగా వేసేటట్లు చూడాలని తెలిపారు. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి తిరిగి ఓపెన్ చేయాలని అలగే ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలో 2018– 2019లో నాసరికంగా ఏర్పాటు చేసినారు. ప్రభుత్వ ఆసుపత్రి చాలా దారుణంగా ఉందని, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని బాగుచేయాలని. అదేవిధంగా ఆ ఆసుపత్రి ఒక్కసారి కమ్మరచేడు గ్రామంలో ఉన్న ప్రభుత్వం ఆసుపత్రిని తనిఖీ చేయాలని కలెక్టర్ కోరినారు. హెుళగుంద మండలం లో ఎస్సీ హాస్టల్ ను తిరిగి ఓపెన్ చేయాలని తెలపడం జరిగింది. ఆలూరు నుండి పెద్దహెుత్తూరు వరకు రోడ్డులో చాలా గుంతలు ఉన్నాయి, గుంతలు పుట్చి రోడ్ వేయాలని తెలియజేశారు. ఆలూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజాలకు త్రాగునీటి సమస్య ఎక్కువ ఉందని తెలిపారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి అన్నారు. శనివారం స్వరా?ంధ్ర, స్వఛరేంద్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి గ్రామంలోని పలు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దోమలను నివారించుకోవాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి, ఆయా శాఖలకు చెందిన అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " తో మహిళలకు మరింత ఆరోగ్యం... డాక్టర్. డి బాబు



**రుద్రవరం.పల్లె వెలుగు :** స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత మెరుగైన ఆరోగ్య రక్షణ కలుగుతుందని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.డి.బాబు అన్నారు. "స్వస్త్ నారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఈనెల 17వ తారీకు నుంచి అక్టోబర్ 2 వ తారీకు వరకు నిర్వహించే వైద్య సేవలు ఆరోగ్య శిబిరాల నిర్వహణ సందరరేగా శనివారము నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, సి హెచ్ ఓ, అంగన్వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలకు, అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వైద్యాధికారి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ సంక్షేమం ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం శక్తివంతంగా ఆనందంగా విరాజిల్లుతుంద ని వారన్నారు. మహిళ ల ఆరోగ్య రక్షణ కోసం సెప్టెంబర్ 22 వ తారీకున సోమవారము నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు తిప్పారెడ్డిపల్లె లో 23వ తారీఖున మంగళవారం హెల్త్ మరియు వెల్నెస్ సెంటర్ లో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ " వైద్య సేవలు ఆరోగ్య శిబిరాలు జరుగును కావున నరసాపురం,తిప్పారెడ్డిపల్లె, తిమ్మన పల్లె గ్రామాల మహిళలకు సంబంధించి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బాలింతలు, చిన్నారులలో పోషక ఆహార లోపాన్ని తగ్గించటం తో పాటు మహిళలకు అధిక రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని నరసాపురం ప్రాథమిక వైద్యాధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో ఈవో నాగ ప్రసాద్ , హెల్త్ సూపర్వైజర్,భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు 'శక్తి' యాప్, వాట్సాప్ సేవలు ఉపయోగించుకోవాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'శక్తి' యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, 'శక్తి టీం' బృందాలు ఈ సేవలు, వాటి వినియోగంపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో 'శక్తి టీం' బృందాలు విద్యార్థినులకు, మహిళలకు సైబర్ నేరాలు, డ్రగ్స్, గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈరోజు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో 'శక్తి టీం'లు, 'ఈగల్ టీం' పోలీసులు జనసంచారం ఉన్న ప్రాంతాలతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులకు కీలకమైన ఫోన్ నంబర్ల గురించి వివరించారు. అత్యవసర సమయాల్లో డైయల్ 112, 1091, 1098, 181, 1930 నంబర్లతో పాటు, నేరుగా ఫిర్యాదు చేసేందుకు 'శక్తి' వాట్సాప్ నంబర్ 7993485111ను మహిళలు, చిన్నారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాల అమ్మకాలు లేదా వాడకం గురించి సమాచారం తెలిస్తే వెంటనే 'ఈగల్' టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని కోరారు. విద్యార్థినులకు గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసాలపై కూడా అవగాహన కల్పించారు.



## మహానంది మండలంలో భారీ వర్షం.

### జలమయమైన పలు కాలనీలు..

### నేల కూలిన భారీ వృక్షం.. విద్యుత్ స్తంభాలు..





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లోని లోటు లోటట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహానంది దేవస్థానం కాలనీలో ఓ ఇంటిలోకి నీరు చేరి వస్తువులని తడిసిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మహానంది, ఆంజనేయ పురం గ్రామాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే తిమ్మాపురం లోని గిరిజన కాలనీ, మహానంది సమీపంలో చెంచు లక్ష్మి గూడెంలో పూర్తిగా నీరు నిలవడంతో గిరిజనులు పడ్డ అవస్థలు వరా?తీతం. తినడానికి తిండి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాలేరు వాగు దాదాపు బ్రిడ్జి మీద ఏడడుగులు వరద నీరు పారింది. ప్రతి సంవత్సరం ఈ పాలేరు వాగు ద్వారా ప్రజలు పడుతున్న అవస్థలు ఆ భగవంతుడే ఆలకించాలి. మహానంది దేవస్థానం పరిధిలోని పాత దేవస్థానం కార్యాలయం వద్ద మహావృక్షం నేల కూలి విద్యుత్ తీగలపై పడడంతో నాలుగు 11 కేవీ విద్యుత్ స్తంభాలు నేలవాలాయి. దీంతో ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వెంటనే విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ నిలుపుదల చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేసి విద్యుత్తును పునరుద్దించారు.



## రైతుల నమ్మకం రాసి స్విఫ్ట్..



**కోసిగి, సెప్టెంబర్ – 20 (పల్లెవెలుగు):** కర్నూలు జిల్లా కోసిగి మండలం వందగల్ గ్రామం తిక్క స్వామి రైతు పత్తి చేను పొలంలో రాసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. టెరిటరీ మేనేజర్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ రాసి స్విఫ్ట్ హైబ్రిడ్ పత్తి విత్తనం తొందరగా కాపు వచ్చే రకం అని, రెండో పంట వేసుకునే రైతులకు అనుకూలం అని, ప్రతికూల పరిస్థితిలను తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని వివరించారు. కార్యక్రమంలో రైతులు మరియు డీలర్స్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఎస్పీ ని కలిసిన న్యాయవాది టీడీపీ యువ నాయకుడు రమేష్ చౌదరి



**దొర్నిపాడుసెప్టెంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది టిడిపి యువ నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి శనివారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ను గౌరవపూర్వకంగా కలిసి మెమొంటో అందజేశారు

### రాష్ట్రస్థాయి ఫుట్ బాల్, ఘట్కా క్రీడా పోటీలకు విద్యార్థినీలు ఎంపిక

నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఫుట్బాల్ క్రీడలలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రామకృష?ంరాజు తెలిపారు. ఈ సందరరేగా శనివారం పాఠశాల ఆవరణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అండర్ –19 ఫుట్ బాల్ విభాగంలో యు.పూజ,జ్యోతి అండర్ –17 ఘట్కా క్రీడా విభాగంలో అప్సనా విద్యార్థినీలు ఎంపికయ్యారని వీరు ఎమ్మిగనూరులో ఈనెల 23,24 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక... ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా రుద్రవరం ఆదర్శ పాఠశాల %డ% కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో అదుతే ప్రతిభ కనబరచారు. కర్నూలులో జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్న 7 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. వీరిలో 2వ సంవత్సరం విద్యార్థినిలు సి. చ్. భార్గవి, తనూష్క, సాయి కుమార్, మహేశ్వరి, నరేంద్ర, యశస్విని, అలాగే 1వ సంవత్సరం విద్యార్థిని ఎం. భార్గవి పతకాలను సాధించి మెప్పించారు. ఈ విజయంతో అర్హత సాధించిన క్రీడాకారులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని పీ.డి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి, జాతీయస్థాయికి అర్హత సాధించాలని ఉపాధ్యాయ బృందం, సిబ్బంది వారిని అభినందించారు.

## విద్యార్థులు సమాజం పట్లసేవ భావం కలిగి ఉండాలి. ...ఐ సి డి ఎస్ పిడి లీలావతి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం ఐ సి డి ఎస్ పిడి లీలావతి అధ్యక్షతన అంగన్వాడి సిబ్బంది నిర్వహించారు. ఈ సందరరేగా ఐసిడిఎస్ పిడి లీలావతి మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల సేవా భావం కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు పోషకాలతో కూడిన ఆహారం , పండ్లు, ఆకుకూరలు, గ్రుడ్డు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ఏదో ఒక సమయంలో వ్యాయామం కచ్చితంగా చేయాలని అలా చేస్తే మీ ఆరోగ్యం పదిలంగా ఉండి మీరు ఎంతో శక్తివంతంగా ఉంటారన్నారు . ఇలా చేయడం వల్ల మీలో ఏకాగ్రత పెరిగి మీరు జీవితంలో ఉల్లాసంగా ఉత్సాహంగా అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. సమాజంలో జరిగే మార్పులను గమనిస్తూ మీ జీవితాలను మీరే కాపాడుకోవాలని అన్నారు. 18 సంవత్సరముల లోపు ఆడపిల్లలపై అత్యాచారానికి పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద 20 సంవత్సరములు జైలు శిక్ష లేక యావజ్జీవ కారాగార శిక్ష పడుతుందన్నారు. కావున బాలికలపై ఎటువంటి అత్యాచారాలకు పురుషులు పాల్పడ రాదన్నారు. ఇలాంటి వాటిపై పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ఇలా జరుగుతే సమాజంలో తలెత్తుకొని తిరిగే ప్రసక్తి ఉండదన్నారు. ముఖ్యంగా అంగన్వాడి సిబ్బంది ఇలాంటి వాటిపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ తేజేశ్వరి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రషీదా బేగం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, ఉపాధి హామీ ఈసి సుబ్బన్న, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్ర ఉత్సవాలు.




**పల్లె వెలుగు నంద్యాల.** శ్రీ విశ్వా వసు నామ సంవత్సర, వర్షరుతువు, ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి మొదలుకొని శుద్ధ దశమి వరకు అనగా ఈ మాసం 22 9 2025 సోమవారం నుంచి 2 10 2025 గురువారం వరకు శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్ర ఉత్సవములు ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అందులో భాగంగా ప్రతినిత్యం శ్రీ విష? సహస్రనామార్చన. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు. పురుష సూక్త మంత్రపుష్ప పటనము, అర్చనలు విశేష అలంకారములతో అమ్మవారుమీ ముందుకు విచ్చేయుచున్నారు.అలాగే మన ఆలయములో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు అనునిత్యం మూలవిరాట్ వస్త్రాలంకరణ సేవ, ఉత్సవమూర్తుల వస్త్రాలంకరణ సేవ, వేదిక అలంకార పూజ, ఉత్సవమూర్తుల అభిషేక సేవ మొదలగు కార్యక్రమములు ఈ దసరా శరన్నవరాత్ర ఉత్సవములలో జరుపబడును. ఈ మాసం 30 వ తారీకు అనగా మంగళవారం రోజు లోక కళ్యాణార్థం కొరకు దుర్గాష్టమి సందరరేగా మహా చండీయాగం శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. కావున భక్తాదులు ఎవరైనను ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు మీ పేర్లను శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆఫీసు నందు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

## దళిత,బహుజన జేఏసీ కమిటి వారికి చందాలు ఇవ్వొద్దు,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20** ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, వ్యాపార వర్గాలకు, హాస్పిటల్స్, కాలేజీల యాజమాన్యాలకు తెలియజేయడమేమనగా ఎస్సీలకు డా.బి.ఆర్. అంబేద్కర్ భవన్ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఎమ్మిగనూరు డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి వారు స్థలం సాధించుటకు క ృషి చేసి ఉన్నారు. అయితే మంత్రాలయం నియోజవర్గంనకు చెందిన కొందరు దళిత నాయకులు దళిత, బహుజన జేఏసీ పేరుతో వారి ఉనికి కోసం అంబేద్కర్ భవన నిర్మాణానికి పోరాటం చేస్తామని, నిర్మిస్తామని ఫేక్ ఉద్యమాలు చేస్తూ చందాలు వసూలు చేస్తున్నారని తెలిసింది. ఢిల్లీకి వెళ్లాలని హాస్పిటల్స్ యాజమాన్యాల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయ నాగేశ్వర రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సహకారంతో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూపకల్పన చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కావున ఈ ప్రకటనను గమనించి దళిత, బహుజన జేఏసీ వారికి చందాలు ఇవ్వవద్దని మనవి చేస్తున్నాను.

## ఉల్లి ధర నష్టపోయిన రైతన్నలకు గా కూటమి ప్రభుత్వం... మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి..



**కోసిగి, సెప్టెంబర్ - 20 (పల్లెవెలుగు):** కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులకు శుభవార్త చెప్పడం హర్షదాయకం అని మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు కోసిగి మండల కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. అతివ ృష్టి వలన ఉల్లి ధరలు పడిపోయి , అతి వర్షాల వలన పొలంలో కుళ్లి పోయి నష్ట పోతున్న రైతన్నలకు అండగా ఉండేందుకు చాలా రోజుల నుండి నివేదిలకులు తీసుకుంటూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా క్వింటాళ్లకు 1200 రూ.ఎ. గిట్టుబాటు ధర అందేలా చూస్తూ,అదేవిధంగా పొలంలో ఉల్లి కుళ్ళి పోయిన ఉల్లి రైతులకు ఒక హెక్టార్ కు 50 వేలు ప్రకటించడం హర్షదాయకం అని మరియు ప్రతి ఏటా పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం పేరిట విడతల వారిగా 20వేల ఇస్తూ రైతన్నలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలియజేస్తూ,నేడు ప్రతిపక్ష లేకుండా ఉండే నాయకులు కూడా కూటమి ప్రభుత్వం మీద లేని పోనీ ఆరోపణలు చేస్తూ బురద చల్లాలని చూస్తుందని,గత పాలకుల సమయంలో ఉల్లి రైతులకు కిలో 5 రూ నుండి 10 రూపాయలకు పడిపోయిందని,క్వింటం ? 500 రూపాయలే గిట్టుబాటు ధర ఇవ్వలేక పోయిందని,మహారాష్ట్రలో వేలం ఆపాలని రైతన్నలు విన్నవించుకున్న పట్టించుకొని వైసీపీ పాలన అని వైసీపీ పాలనపై ధ్వజమెత్తారు.ప్రతి రైతన్నలకు పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎ.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి వర్యులుఎ.నారా లోకేష్,మంత్రాలయం తెదేపా ఇంచార్జి శ్ ఎ. %చీ%.రాఘవేంద్ర రెడ్డి ఉన్నారని కోసిగి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డ కొనియారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన టిజిపి చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-** నంద్యాల జిల్లా ఎస్పీగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన సునీల్ శేరాన్ ను తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ హోదాలో జిల్లా ఎస్పీ సునీల్ శేరాన్ ను పట్టు శాలువా కప్పి పూలమాలవేసి సన్మానం చేశారు శ్రీశైలం మరియు అహోబిలం పుణ్యక్షేత్రాల స్వాముల వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి జనార్దన్ రెడ్డి అశోక్ కుమార్ రెడ్డి శివ లక్ష్మమ్మ మరియు దివంగత నేత పద్మనాభ రెడ్డి హయామ్ వరకు రాజకీయ ప్రస్థానం గురించి వివరించి పరిచయం చేసుకున్నారు. ఈ సందరరేగా శిరివెళ్ల మండలం గంగవరం గ్రామంలోని తన స్వగ ృహంలో టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సైబర్ నేరాల నియంత్రణలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో నంద్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీని కోరినట్లు తెలిపారు. టీజీపీ చైర్మన్ వెంట పలువురు నీటి సంఘం చైర్మన్ లు ప్రముఖ రైతులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్వేసి లో పేకాటరాయుళ్ల అరెస్ట్...

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని పాణ్యం సమీపంలో గల దుర్వేసి గ్రామంలో పేకాట ఆడుతున్న వారి నుంచి నగదు, సెల్ ఫోన్స్, వారి నుంచి మేడం వెంకట్ రెడ్డి మామిడి తోట నందు 8 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల ఎస్ఐ సి సి నాగార్జున రెడ్డి మరియు సిబ్బంది రైడ్ చేసి పట్టుకుని వారి వద్ద నుండి 6510 డబ్బులను, 3 మోటార్ సైకిల్ లను మరియు 3 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడమైనది.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యానికి వేదిక




**శిరివెళ్ళ : పల్లె వెలుగు** "స్వచ్ఛతే దివ్యత్వానికి ప్రథమ సోపానం" అన్న నానుడిని సాక్షాత్కరించేలా యర్రగుంట్లలోని ఎస్.జి.టి.ఆర్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వరా?ంధ్ర స్వఛరేద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ కన్వీనర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిరివెళ్ల మండల వ్యవసాయ అధికారి సుధాకర్ కీలక ప్రసంగం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను "హరితాంధ్ర ప్రదేశ్"గా తీర్చిదిద్దడం కోసం విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. ప్రస్తుత కాలంలో రసాయన ఎరువుల అధిక వినియోగం వ్యవసాయ భూములకు , మానవ ఆరోగ్యానికి తీవ్ర హానిని కలిగిస్తోందని హెచ్చరించారు. సేంద్రియ ఎరువులు , సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా రైతులు , పర్యావరణం రెండూ రక్షించబడతాయని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన స్వరా?ంధ్ర %--% స్వఛరేద కార్యక్రమాన్ని "మానస పుత్రిక" గా అభివరి?స్తూ , ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న మహత్తర కార్యాచరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా క్రమశిక్షణ , సామాజిక బాధ్యత , పర్యావరణ ప్రేమను ఆచరణలో పెట్టాలని సూచించారు.జువాలజీ అధ్యాపకురాలు విజయరేఖ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన బొమ్మల మొక్కలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల స ృజనాత్మకతను ప్రతిబింబించే ఈ ప్రదర్శన అందరి ప్రశంసలు అందుకుంది. మరోవైపు ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ క ృష?మూర్తి తన చమత్కార ప్రసంగంతో సభను రంజింపజేశారు.కార్యక్రమ కన్వీనర్ సంజయ్ మాట్లాడుతూ... విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. రసాయన ఎరువుల విచక్షణారహిత వినియోగం పంటలకే కాక భవిష్యత్ తరాలకు ప్రమాదకరమని హెచ్చరించి , పచ్చదనం , పరిశుభ్రతే మానవాళికి నిజమైన రక్ష అని ఆకళింపు కలిగించారు.ఈ సందరరేగా కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మొక్కలు నాటారు. విద్యార్థులు శ్రద్ధగా పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు.సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం, విద్యార్థుల్లో సుస్థిర అభివ ృద్ధి విలువలను నాటడం ఈ స్వరా?ంధ్ర స్వఛరేద కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యా వేదికలపై ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆదర్శ పాఠశాల లోకాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన : జిల్లా సెక్టోరియల్ అధికారులు:



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు శనివారం జరిగిన క్లస్టర్ సమావేశాలకు నంద్యాల జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి , అలస్కో ప్రసన్న కుమార్ , కమ్యూనిటీ మోబిలైజింగ్ ఆఫీసర్ క ృష? మూర్తి, మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి సందర్శించారు. కాంప్లెక్స్ లో జరుగుతున్న కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరైన ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం ఈ కాంప్లెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయుల వ ృత్యంతర శిక్షణ మరియు వారి బోధనలో మెరుగు పరచు కోవలసిన అంశాల పైనచక్కగా ఉపయోగంగా ఉన్నాయని ఉపాధ్యాయులు తెలుసుకున్న మెలకువలు మరియు అంశాలను వారి బోధనలో ఉపయోగించి విద్యార్థుల అభ్యసన సమర్థ్యాన్ని మెరుగు పరచాలని సూచించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి ఇస్రాత్ బేగం, సిఆర్ఎంటి అన్సర్ భాష, విద్యార్థులు విద్యార్థునులు పాల్గొన్నారు

## అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు మండల వ్యవసాయ అధికారి - ఏవో సుధాకర్ తహాశిల్దార్ - విజయ శ్రీ





**శిరివెళ్ళ : పల్లె వెలుగు-** మండల కేంద్రంలోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీకి వచ్చిన యూరియా సక్రమంగా పంపిణీ జరగడం లేదని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేయడం చట్టరీత్యా నేరం అని శిరివెళ్ల తాసిల్దార్ మరియు వ్యవసాయ శాఖలు సంయుక్తంగా శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. శిరివెళ్ల సొసైటీకి 23 టన్నుల యూరియా వచ్చిందని యూరియాను రైతులకు పంపిణీ చేశామని పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు నకలు ఆధారంగా అందజేశామని అన్నారు. శిరివెళ్ల సొసైటీ పరిధిలో గాని శిరివెళ్ల మండలంలో గాని యూరియా పంపిణీ సక్రమంగా జరగలేదని రైతులు ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు. వాస్తవ విరుద్ధ సమాచారాన్ని సామాజిక మాధ్యమాలలో సోషల్ మీడియాలలో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందరరేగా విడుదల చేసిన పత్రిక ప్రకటనలో హెచ్చరించారు.

## మహిళను కాపాడిన హెడ్ కానిస్టేబుల్.



**మహానంది, పల్లె వెలుగు** నంద్యాల పట్టణానికి చెందిన ఓ మహిళ తన భర్తతో గొడవపడి నంద్యాల చిన్న చెరువులో ఆత్మహత్య చేసుకోవడానికి శనివారం ఉదయం వచ్చింది. చిన్న చెరువు కట్ట పైనున్న చికెన్ సెంటర్ ఎదురుగా ఓ మహిళ అనుమానస్పదంగా తిరుగుతుండగా మహానందిలోని అయ్యన్ననగర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు గమనించారు. ఈలోపు నంద్యాల నుంచి హెడ్ కానిస్టేబుల్ కిశోర్ కుమార్ ద్విచక్రవాహనంపై మహానంది పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడానికి వెళ్లుతున్నారు. వెంటనే ఆ యువకుడు ఈ విషయం తెలుపడంతో ఆయన ఆమెను పిలిచి విచారించారు. గుడికి వచ్చానని అబద్దాలు చెబుతున్నట్లుగా గమనించి ఆమె మనోవేదనను తెలుసుకోవడానికి ప్రయత్నించారు. చివరకు ఆమె తన భర్తతో గొడవపడి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చిందని తెలిపింది. ఆమెను హెడ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ సముదాయించిన తర్వాత ఆమె భర్తకు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. అయితే అప్పటికే ఈమె ఇంట్లో కనిపించడంలేదని భర్త పలుచోట్ల గాలింపు చేస్తున్నారు. భర్తను మందలించి భార్యను బాగా చూసుకోవాలని,ఎలాంటి గొడవలున్నా పోలీసులను ఆశ్రయించి రక్షణను పొందాలని, భవిష్యత్లో ఇలాంటి గొడవలు జరుగుకుండా చూసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ ఆమెకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆమెను భర్తవెంట ద్విచక్రవాహనంలో ఇంటికి పంపించారు. ప్రాణాలు కాపాడిన హెడ్ కానిస్టేబుల్ తోపాటు, యువకున్ని అభినందించారు.

## ఓంకారం లో విద్యుత్ దీపాల వెలుగులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 20 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రం విద్యుత్ దీపాలతో వెలుగులు విరజిమ్ముతూ ఉంది ఈనెల 22 నుండి ఓంకార పుణ్యక్షేత్రంలో జరిగే నవరాత్రి ఉత్సవాలకు ఓంకార పుణ్యక్షేత్రాన్ని ముస్తాబు చేశారు. శనివారం రాత్రి విద్యుత్ దీపాల కాంతితో ఓంకార పుణ్యక్షేత్రం కాంతులు విరజిమ్ముతూ ప్రత్యేక శోభను సంతరించుకుంది. పది రోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.

## మహిళా ఆచూకీ తెలపండి.




**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామ పరిధిలో సెయింట్ ఆన్స్ మనిషిక వికలాంగుల పాఠశాల నుంచి షేక్ ముబీన (36) అనే మహిళ ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాకు చెందిన షేక్ మహబూబ్ బాషా కుమార్తె షేక్ ముబీన అనే మహిళకు మతిస్థిమితం సరిగ్గా లేదన్నారు.గ్రీన్, లైట్ వెయిట్ కలర్ గల చుడిదార్, పింక్ కలరు చున్నీ ధరించి ఉందన్నారు. ఎవరికైనా ఆమె ఆచూకీ తెలిసిన యెడల మహానంది ఎస్సై 9121101093 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## స్వర్ణఆంధ్ర స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో,,, అంగన్వాడి సెంటర్ ను విజిట్ చేసిన ఎమ్మార్వో,,,,,, మొక్కలు నాటిన తాసిల్దార్ శ్రీనివాసులు



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 20** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లు అద్వానంగా ఉన్నావని ఎమ్మార్వో తెలిపారు అంగన్వాడి సెంటర్లో పిల్లలు లేరు లేనిపక్షంలో సెంటర్ అవసరంలేదని వారు టీచర్ల పైన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం నుంచి వచ్చే సొమ్ము నెల జీతం తీసుకుంటూ ఉంటారు కదా పసిపిల్ల పైన ఇంత నిర్లక్ష్యమా వారు ఇలాగైతే మేము జారీ చేస్తానని సంబంధించి జిల్లా పిడి తో మాట్లాడి మీపైన యాక్షన్ తీసుకుంటానని వారు తెలిపారు సెంటర్లో స్టాక్ లేనియెడల ఎక్కడ పోయింది అని వారు అడిగారు టీచర్లు తికమక అయ్యారు కనకవీడు స్వర? ఆంధ్ర స్వఛ ేఆంధ్ర కార్యక్రమం ఎంపీయుపి స్కూల్లో ఎమ్మార్వో శ్రీనివాసులు మొక్కలు నాటారు ఎంఈఓ రఘునాథ్ ఏపీవో శ్రీనివాసులు వెలుగు రాఘవేంద్ర సందీప్, సెక్రెటరీ రామారావు క ృష?మూర్తి విఆర్ఓ రవి, హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న టిడిపి బూత్ కన్వీనర్ హనుమంతు ఈరన్న గుండు లింగ డీలర్ ఈరన్న మునుస్వామి దుబ్బన్న నరసింహులు సామిల్ రాము తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఆర్టీసీ బస్సులో ఉదయం చార్జి 130,సాయంత్రం 190 చార్జి



**వెల్దండ సెప్టెంబర్, 20 పల్లె వెలుగు దినపత్రిక:** పెత్తర అమావాస్య కు , దసరా సెలవులకు వచ్చే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చార్జీల మూతతో పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ వెళ్ళిన వారికి చార్జి రూ. 130 ఉండగా సాయంత్రం వచ్చేసరికి 190 కి చేరుకుంది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా కంగు తిన్నారు. వెల్దడ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఆనంద్ తో పాటు ప్రయాణికులు ఇదేమిటని కండక్టర్ ను ప్రశ్నించగా పండుగ సందరరేగా ప్రభుత్వం రేట్లు పెంచిందని మీ మేమి చేయలేము అని జవాబు ఇచ్చారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఉచితం అని పురుషులపై చార్జీల భారం మోపడం సమంజసం కాదని మండిపడ్డారు. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ప్రశ్నించారు.

పల్లె వెలుగు

ఆదివారం 21-09 -2025

# చెట్లను పూజించే సంస్కృతి మన తెలంగాణాలోనే...

## - జమ్మి చెట్టును పూజించి దసరా జరుపుకుంటాం
## - జోగినపల్లి సంతోష్ ఆలోచన చాలా గొప్పది
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో చెట్లను పూజించే సంస్కృతి ఎక్కువగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో బాగంగా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి, హనుమాన్ ఆలయాల ఆవరణలో జమ్మి చెట్లను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆలోచన చాలా గొప్పదని, బావితరాల భవిష్యత్తుకు చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని ఆలోచనతో గ్రీన్ ఇండియా చాలెంజ్ తీసుకోవడంతో పాటు చెట్లకు ప్రజలకు అనుసంధానం చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నాడని అన్నారు. ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా మొదట జమ్మి చెట్టును పూజించి దసరా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, ఈ క్రమంలో ప్రతి ఆలయంలో జమ్మి చెట్టు ఉండాలని జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆలోచనతో ఇక్కడ చెట్లు నాటామని తెలిపారు. అలాగే ప్రతి పూల చెట్టను ఆడవాళ్లు పూజిస్తారని బతుకమ్మ పండుగే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను ప్రేమించాలని, రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గతం లో ఆలయ ఆవరణలో నాటిన జమ్మిచెట్టు వద్ద సెల్ఫీ దిగారు.



## గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేత ఎమ్మార్పీఎస్ మొగుళ్లపల్లి మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్20** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్లపల్లి మండలం %వీ =ా ా% మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలల్లో మొగుళ్ళపల్లి, పెద్ద కోమటి పల్లి, పిడిసిల్ల, ఎల్లారెడ్డి పల్లి, గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణుకుంట్ల సంపత్ మాదిగ మాట్లాడుతూ గత ఎలక్షన్ ముందు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గత 20 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తు వృద్దులకు 2000 నుండి 4000 పెన్షన్ ఇవ్వాలని వికలాంగులకు 4000 నుండి 6000 లకు పెంచి ఇవ్వాలని కొత్త పెన్షన్దారులకు కూడ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ అలాగే రాబోయే 24/09/2025 రోజున రేగొండ లో పద్మశ్రీ మంద కృష? మాదిగ పిలుపు మేరకు రేగొండ మండల కేంద్రం లో జరుగబోయే మహాసభ కు ముఖ్య అతిధులుగా %వీ =ా ా% వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష? మాదిగ విచ్చేస్తున్నారు కావున వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, నేత, బీడీ కార్మికులు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలివచ్చి సన్నహక సభ ను జయప్రదం చేయగలరని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మంగళ పెల్లి శ్రీనివాస్ మాదిగ, నిమ్మల భద్రయ్య మాదిగ, జీడి సంపత్ మాదిగ, రొంటాల రాజ్ కుమార్ మాదిగ, వృద్దులు వికలాంగులు వితంతువులు తదితరులు పాలుగోన్నారు

# రెచ్చిపోయిన వీధి కుక్కలు చచ్చిపోయిన లేగ దూడలు







**వెల్దండ, సెప్టెంబర్, 20, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామంలో కాలే .నరసింహా , వరికుప్పల యాదయ్య లకు చెందిన మూడు లేగ దూడలను వీధి కుక్కలు దాడి చేసి చంపి వేసిన సంఘటన చోటుచేసుకుంది. రైతులు వ్యవసాయ రంగానికి అనుసంధానంగా పాడి పశువులను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఆవు దూడలను వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి పొట్టన పెట్టుకోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. లేగ దూడలు మృతి చెందడంతో పాలిచ్చే ఆవును రేపటినుండి పాలు ఇవ్వవని ఆ రైతులు మనోవేదనకు గురి అవుతున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుండి రక్షించాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ముగిసిన బొడ్డెమ్మ సంబురాలు..



**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో తొమ్మిది రోజులుగా బొడ్డమ్మ వేడుకలు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహిళల పిల్లలు గ్రామ పెద్దల సమక్షంలోఅత్యంత భక్తి శ్రద్దలతో ఆటపాటలతో సంబరాల నడుము ముగిసాయాని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు..ఈ కార్యక్రమంలొ మాజీ ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్ సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్ మత్స్య సంఘం అధ్యక్షులు ఆకుల రాజన్న గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్లాస్వామి గౌడ్ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బాపని రాజయ్య అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కడారి బాబు సమితి సభ్యులు పనికెలా వసంత దూలం అన్నపూర? బెనికి రాజు పనికెల శివకృష? గందే ప్రకాష్ వాలా నర్సింగరావు సింగం రాజవిరు ఆరెందల శంకరయ్య ఆలేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారని వారు తెలిపారు..

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్.. ఎమ్మెల్యే కశిరెడ్డి



**వెల్దండ, సెప్టెంబర్ 20, పల్లె వెలుగు దినపత్రిక:** **నిరుపేద**ల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ కు చెందిన గంటల. రమేష్ ముదిరాజ్ కు మంజూరైన 40 వేల రూపాయల చెక్కు శనివారం ఎమ్మెల్యే తన నివాసంలో అందజేశారు. బాధితుని వెంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, శివ, సమీర్, రాజు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల. కృష? ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. వెల్దండ మండలం పెద్దాపూర్ కు చెందిన గంగపురం .ఎల్లమ్మ కు 16 వేలు, పబ్బు కల్పన కు 22,500/ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులు శనివారంపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుద్దటి లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా

## మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్20** కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి , ఆయన సతీమణి గండ్ర జ్యోతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, టేకుమట్ల మండలం బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం ధర్నా చేపట్టారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.** అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన నాయకులే.. అడ్డగోలుగా, అర్ధరాత్రిలుగా, అడ్డు అదుపు లేకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారన్నారు. మళ్లీ ఏం ఎరగనట్టు కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కి ధర్నాలు చేయడం ఏంటని మండిపడ్డారు. దయ్యాలు వేదాలు వల్లినట్లు సొంత పార్టీ దొంగలే ఇసుకను తరలించుకుపోతుంటే ప్రతిపక్షం పైన నోరు కాంగ్రెస్ నాయకులు నోరు జారడం సరికాదన్నారు. గ్రూపు రాజకీయాలతో గుడులు, బడులు పేరులమీదుగా రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని దుయ్యబట్టారు. అభివృద్ధి పైన ధ్యాస లేక ప్రతిపక్ష పాత్రులైన గండ్ర దంపతుల పైన బురద జల్లే రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని, దీనికి భూపాలపల్లి ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృషా?రెడ్డి మాజీ సర్పంచులు, నైనా కంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, గూడెపు శ్రీనివాస్, గాలి చంద్రమౌళి, బద్దం జయపాల్ రెడ్డి, నాయకులు గడ్డం రాజు గౌడ్, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, దేవునూరి కుమార్, బోయిని స్వామి, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రాజు పటేల్, గ్రామ అధ్యక్షులు గుడిమిళ్ళ రమేష్, చేరిక సురేష్, గంట రామ్ రెడ్డి, మండల యూత్ నాయకులు జాన్నె రాజు, జన్నె కమలాకర్, రెళ్ళ రమేష్, అప్పం ఐలయ్య, మరియు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఎంబీబీఎస్ సీటు సాధించిన పేదింటి ఆడబిడ్డ.. సన్మానించిన రాష్ట్ర విద్యా కమిటీ సభ్యులు



**వెల్దండ, సెప్టెంబర్, 20, పల్లె వెలుగు దినపత్రిక:** మండల పరిధిలోని కళ్యాణ వాగు తండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, శారద ల కూతురు ఇటీవల వెలువడిన ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. చదువుకు పేదరికం అడ్డు కాదని బాణావత్. లావణ్య నిరూపించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన లావణ్య ను రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు చారకొండ వెంకటేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. మంచిగా చదువుకొని ఉత్తమ డాక్టర్ గా సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. బాణావత్ లావణ్య ను , తల్లి ,తండ్రిని మండల వాసులు గ్రామస్తులు సన్మానించి హర్షం వ్యక్తం చేశారు.

## కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శ్రీ ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఫణీంద్ర శర్మ వారి అర్చక బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం వేద ఆశీర్వచనం వేదికపై ఫణీంద్ర శర్మ అయ్యవారు శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసి ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.




## రిలయన్స్ స్మార్ట్ పాయింట్ మోసం చేయడంపై కోర్టు అసహనం..

## - పరిహారం చెల్లించాలని తీర్పు..
## - వినియోగదారుడికి ఊరట..




**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ శివారులో గల రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ ఘరానా మోసంపై వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టు అసహనం వ్యక్తం చేసింది. పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుతో వినియోగదారుడు తడుక సుధాకర్ కు కొంత ఊరట లభించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ కు చెందిన తడుక సుధాకర్ అనే కొనుగోలుదారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ లో గల రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో గత ఫిబ్రవరి నెలలో సరుకులు కొనుగోలు చేయగా, వస్తువుల బిల్లులో అదనంగా రూ.1285లు వేసినట్లు గుర్తించడం జరిగింది. ఈ విషయమై స్మార్ట్ పాయింట్ మేనేజర్ ను, సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు. వెంటనే వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ సిరంగి గోవర్ధన్ కు ఫిర్యాదు చేయగా, స్మార్ట్ పాయింట్ కు వచ్చి తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా బిల్లులో ఉన్న రైస్ బ్యాగ్ కొనుగోలు దారునికి అప్పగించినట్లుగా లేదు. దీనిపై కొనుగోలుదారుడు అడ్వకేట్ చిర్రా రాధాకృష? ను సంప్రదించి వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు వేయడం జరిగింది. అడ్వకేట్ చిర్రా రాధాకృష? కొనుగోలు దారుని తరుపున వాదనలు వినిపించగా వాదనలు విన్న వినియోగదారుల ఫోరం కోర్టు శుక్రవారం పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. రిలయన్స్ స్మార్ట్ పాయింట్ కొనుగోలుదారులను మోసం చేయకూడదని చెప్పి, ఫిర్యాదుదారునికి ఇవ్వాల్సిన రూ.1,285లతో పాటు మానసిక వేదనకు పరిహారంగా రూ.5వేలు, ఖర్చుల నిమిత్తం . రూ.2వేలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు తీర్పుతో వినియోగదారుడు తడుక సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.



## "బిట్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు".

**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి**: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ మరియు దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తెలంగాణ ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మను తీరక పూలతో పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి, పూజించి ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణకు తలమానికంగా ఉన్నటువంటి బతుకమ్మ పండుగను మన పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, పూలను పూజించడం గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రాంతానికి మాత్రమే ఉందని తెలియజేశారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయని, అనంతరం విజయదశమి పండుగ నిర్వహించుకుంటామని తెలియజేశారు. ఈ బతుకమ్మ మరియు దసరా పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఈ బాలాజీ విద్యాసంస్థల తరపున తల్లిదండ్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు తీరోక పూలతో బతుకమ్మలు పేర్చుకొని వచ్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కన్నుల పండుగగా నిర్వహించి, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణము మార్మోగిపోయింది. అనంతరం రావణ దహనంతో విజయదశమి వేడుకలను నిర్వహించి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.



# స్వచ్ఛభారత్ ఉంటేనే సమర్థ భారత్ సాధ్యం-తల్లోజు ఆచారి





**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 20( పల్లె వెలుగు ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి సేవాపక్షంలో భాగంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ సుమారు 9 సంవత్సరాల క్రితం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున భారతదేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు గ్రామాలు కూడా శుభ్రంగా ఉండాలని దేశంలోని ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి స్వచ్ఛభారత్ కింద సిసి రోడ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు సుమారు 10 కోట్ల రూపాయలు నిధులు రావడం జరిగింది అలాగే కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా మోరీలలో రోడ్లపై చెత్తను వేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు దేశం సమర్థంగా ఉండాలంటే ముందు దేశంలోని ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రాంతాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలి అప్పుడే ఆరోగ్యవంతమైన దేశంలోని ప్రజలు భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడతారు అప్పుడు భారతదేశం సమర్థ దేశంగా సమర్థభారతగా ప్రపంచం ముందు నిలుస్తుంది, అదేవిధంగా మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులను వారి కష్టాన్ని ప్రజలు గుర్తించాలని వారణాసిలో నరేంద్ర మోడీ గారు పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగిన విషయాన్ని మనం మర్చిపోవద్దని పారిశుధ్య కార్మికులను గౌరవించాలని అన్నారు, ఈ సందరరేగా పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు, బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్,సీనియర్ నాయకులు సూర్య కృష? గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి,పాలకూరల రవి గౌడ్,సురేందర్ గౌడ్,లింగారెడ్డి, బీజేవైఎం చంద ముదిరాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బ ృంగి వివేకానంద,గిడ్డి నర్సిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,మర్రిపల్లి సురేష్ యాదవ్,అరవింద్ రెడ్డి, పురం మహేష్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, పానుగంటి మల్లేష్ గౌడ్, మరియు కార్యకర్తలు నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది పరిశుద్ధ కార్యక్రమాలకు పాల్గొన్నారు



# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన చంద్రన్న ఆళ్లగడ్డ భూమా అఖిల ప్రియా గారు



ఆళ్లగడ్డ ... కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని . రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు శుభవార్త చెప్పిందని. ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని నిర?యించిందని ఆళ్లగడ్డ %మీూా% భూమా అఖిల ప్రియా గారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందరరేగా ఆళ్లగడ్డ %మీూా% భూమా అఖిల ప్రియా గారు మాట్లాడుతూ ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవడంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనకడుగు వేయకూడదని స్పష్టం చేసిందని . కర్నూలు ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని . ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు అన్నారు . ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేసిందని ఇందుకు రూ.3,700 కోట్లు ఖర్చు చేసిందన్నారు . మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు . పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని. ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు చేసిందని. కోకో గింజలకు కిలోకు రూ.50 లు చెల్లించిందని . దీనికోసం రూ.50 కోట్లు ఖర్చు చేసిందన్నారు . కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ. 50లు నష్టపరిహారం, ఎకరానికి రూ.5,000 ఇచ్చేందుకు నిర?యించిందని. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించిందని. అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చేందుకు నిర?యం తీసుకుందన్నారు . అంతేకాకుండా ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని. భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రిషన్లు రైతులకు అందిస్తోందని, ధాన్యం కూటమి కోనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని . గత ప్రభుత్వం పెట్టిన 1670 కోట్ల బకాయిలను కూడా చెల్లించిందన్నారు . యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిసస్తుందని , అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ అండగా నిలబడిందన్నారు .

**ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యం** జగన్ రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.2- రూ.4 వరకూ పడిపోయి రైతులు రోడ్డెక్కిన సందరాలేు ఎన్నో వచ్చాయన్నారు . క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని .. రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దైన్యస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేసిందన్నారు . ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికాడేగాని వీసమంతా కూడా చేయ్యలేక మడం తిప్పాడని . మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాల్సిందని రైతులు హెచ్చరిస్తే కూడా.. జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాసాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదని, 2016లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వం అన్నారు . 2018లో 9,740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు. కానీ జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గరా సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడు జగన్ రెడ్డి అన్నాడు . 2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని . ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు పడిపోయాయని ఉల్లి రైతుకు కన్నీళ్లే మిగిలాయి అని అన్నారు . రైతుల కష్టాలను అర్థం చేసుకోని జగన్ రెడ్డి మాటలకే పరిమితమై నిలువునా రైతును ముంచేసాడు అన్నాడు . కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందని . రైతు శ్రమకు గౌరవం ఇచ్చి, వారికి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తుందన్నారు . పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని , వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పిస్తోందని. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుపోతుందన్నారు.......

# ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో బస్సులను తనికఖీ చేసిన స్క్వాడ్ బృందం

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 20** ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో పరిధిలో నడిచే పలు బస్సు సర్వీసులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెకింగ్ స్క్వాడ్ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రావడంతో అహోబిలం బస్సు సర్వీసులో మహిళా ప్రయాణికుల ఆధార్ కార్డులను మార్గమధ్యంలో చెకింగ్ అధికారులు బస్సును ఆపి తనిఖీ చేశారు. జిల్లా రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు.

# నేడు మహాలయ అమావ్యవేళ ప్రత్యేక యాదృచ్ఛికాలు,

**మంత్రాలయం సెప్టెంబరు20 (పల్లె వెలుగు ప్రతినిధి)** నేడు మహాలయ అమావాస్య పూజా విధానం శుభ సమయంలో పాటించాల్సిన పరిహారాల వివరాలు. ఈ సంవత్సరం మహాలయ అమావాస్య సెప్టెంబర్ 21న వచ్చింది. ఈసారి గ్రహాల అనుకూల స్థానం కారణంగా ఈరోజు మరింత శుభప్రదంగా మారుతోంది. ఈసంవత్సరం మహాలయ అమావాస్య ఉత్తర ఫాల్గుణి నక్షత్రంలో వస్తుంది. అమావాస్య రోజున చేసే తర్పణ, దానం పూర్వీకులను సంతృప్తి పరుస్తుంది. వారి ఆశీర్వాదాలను ఇస్తుంది, సంతోషం అందిస్తుంది.

# సీఎం పర్యటనకు పాలకొల్లులో సిద్ధం చేస్తున్న హెలిపాడ్ పరిశీలించిన: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు



**పాలకొల్లు:చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 20(పల్లె వెలుగు** సెప్టెంబర్ 24 ముఖ్యమంత్రి పర్యటనకు పాలకొల్లులో సిద్ధం చేస్తున్న హెలిపాడ్, కళ్యాణ వేదిక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిసెప్టెంబర్ 24న పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్రం ముఖ్యమంత్రి హాజరయ్యేందుకు బ్రాడీపేట బైపాస్ రోడ్ లో సిద్ధం చేస్తున్న హెలిపాడ్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, హెలిపాడ్ ప్రాంతం మ్యాప్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. హెలిపాడ్ నిర్మాణం అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. భారికేడింగ్, ఐరన్ మెస్ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం రామచంద్ర గార్డెన్స్ వెనుక లేఔట్ లో ఏర్పాటు చేస్తున్న కళ్యాణ వేదిక ప్రాంతాన్ని, మ్యాప్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందరరేలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, డిపిఓ ఎం. రామ్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా రుద్రవరంలో రక్తదాన శిబిరం



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** మండల కేంద్రంలో బీజేపీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా శనివారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అభిరుచి మధు అధ్యక్షతన, ఆళ్లగడ్డ బీజేపీ నాయకులు మరియు జిల్లా కార్యదర్శి మనుప్రియ రెడ్డి, రుద్రవరం మండల బీజేపీ నాయకులు బాలవర్ది రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేసి, ప్రజల సేవలో భాగమయ్యారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ, బీజేపీ పార్టీ కేంద్రంలో మరో 25 సంవత్సరాలు కొనసాగితే భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందరరేగా, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సహకరించారు.

# టిడిపి సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి అమ్మమ్మ పాపులమ్మ కన్నుమూశారు:

**శిరివెళ్ళ:-** సిరివెళ్ల మండలం మోత్క పల్లె గ్రామం స్థానిక పరిధిలో శనివారం నాడు పాపులమ్మ స్వర్గీయులైనారు. ఈవిషయం తెలుసుకున్న టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మోత్కపల్లి గ్రామానికి చేరుకొని పాపులమ్మ కు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.తరువాత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, పాపులమ్మ కు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందరరేలో మండల పరిధిలోని పలువురు శి రివెళ్ళ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాపులమ్మ కు ఘనంగా నివాళులర్పించారు.

# టేకుమట్ల లో అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి

## ధర్నా చేసిన గణపురం మండల బిఆర్ఎస్ నాయకులు...



**భూపాలపల్లి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు ప్రతినిధి:** టేకుమట్ల లో అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కు పిలుపునిస్తే అప్రజాస్వామ్యంగా,అక్రమంగా బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం గణపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా చేయడం జరిగింది.ఈ సందరరేగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ టేకుమట్ల లో మా పార్టీ నాయకులను, కార్యకర్తను అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే,వారి ప్రభుత్వం చేసే అక్రమ ఇసుక రవాణాలను చూడలేక అధికార పార్టీ నాయకులే రోడ్డెక్కి ధర్నా చేయడం నిజంగా సిగ్గు చేటు,దీని ద్వారా తెలుస్తుంది ఇక్కడ ఎమ్మెల్యే ఎంత అవినీతిపరుడో, ఈ ప్రభుత్వం ఎంత అవినీతి ప్రభుత్వం అని.ఈ ప్రభుత్వం పాలన చేతకాక రైతులను విద్యార్థులను పేద బడుగు బలహీన వర్గాలను ఎంతగా బాధిస్తుందో ఈనాటి పరిస్థితులను చూస్తే తెలుస్తుంది.టేకుమట్ల లో అధికార పార్టీ ధర్నా ఒక డ్రామాన లేక అక్రమ ఇసుక రవాణాలో స్థానిక ఎమ్మెల్యే కు వాటాలో తేడాలు రావడం వలన ఎమ్మెల్యేనే వాళ్ళ నాయకులతో ధర్నా చేయించడా అని ఈ సందర్భంగా అడుగుతున్న.అదే అక్రమఇసుక రవాణా అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే పోలీస్ ల సహాయం తో మా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వాళ్ళ ఇంటి వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఒక ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యం బద్దంగా జరిగే కార్యక్రమాలను పోలీసుల సహాయంతో ఈ ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుంది.ఎంత అణిచివేయాలన్నా ఎంత అణగదొక్కాలని చూసినా ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు నిలబడుతుందని ఈ సందరరేగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, డాక్టర్ గంజి కన్నయ్య,కసిరెడ్డి వెంకటరమణారెడ్డి,దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు,నాయకులు అంకం రాజు,మల్లేష్,రాంనర్సింహారావు,వైనాలా వెంకటేష్,మామిళ్ళ సాంబయ్య,మార్త శ్రీనివాస్, గండు శ్రీధర్,తోట్ల రాజగోళ్ళ, బోట్ల స్వామి,మధు,సింహాచలం,యాత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, పాశికంటి రామకృష?,వీసం భరత్ రెడ్డి,ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, మామిడి రమేష్,వాజిత్, చక్రి, పూజారి సాయి గౌతమ్, మీనుగు అశోక్, జంజర్ల రాకేష్, మామిడి సాయి,అరెల్లి అభి,హఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై అంచలంచలుగా ముందుకు సాగుతున్న మణికొండ మున్సిపాలిటీ



**రంగారెడ్డి ( పల్లె వెలుగు ప్రతినిధి):** ఉదయం గం.11:30లకు గౌరవ మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో. గౌరవ రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే శ్రీ. %ు%. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా మణికొండ మున్సిపాలిటీ యందు ఈ క్రింద తెలిపిన మొత్తం గా 648.00 లక్షల రూపాయలతో వివిధ కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.1) వార్డు 1 %ఎ×+% చిత్రపురి కాలనీ యందు ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ని ప్రారంభించడం జరిగింది.2) %ఎ×+ ణబజూశ్రీవఞ% చిత్రపురి కాలనీ యందు ఏర్పాటుచేసిన పార్క్ ని ప్రారంభించడం జరిగింది.3) వార్డు 1 మరియు 2 యందు చిత్రపురి కాలనీ యందు ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించడం జరిగింది.4) వార్డు 8 అల్కపూర్ రోడ్డు నెంబర్ యందు ఏర్పాటు చేసిన %దీ% రోడ్డుని ప్రారంభించడం జరిగింది.5) వార్డు 8 అల్కపూర్ రోడ్డు నెంబర్ -24 రాయల్ క్యాస్టిల్ యందు ఏర్పాటు చేసిన %ఖ+ణ% పైప్లైన్ మరియు %జజ% రోడ్డుని ప్రారంభించడం జరిగింది.6) వార్డు 8లో స్పోర్ట్స్ పార్కు మరియు వివిధ రోడ్డులలో డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.7) వార్డు 8 లో అల్కపూర్ రోడ్ నెంబర్ 7 మరియు 27 యందు ఏర్పాటు చేసిన %జజ% రోడ్డుని ప్రారంభించడం జరిగింది.8) వార్డు 09 యందు పార్క్-2 లో డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.9) గోల్డెన్ టెంపుల్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ వరకు %=జజ% సెంట్రల్ మీడియన్ , వైస్సార్ కాలనీ, హుడా కాలనీ, అల్కాపూర్ 1యందు మీడియన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.10) వార్డు 7 లో వెంకటేశ్వర కాలనీ లో రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ,మేనేజర్ శ్రీధర్ %ఱఎ. జువ% శివ సాయి ,సంజయ్ మరియు మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



## క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతూ వివాహిత మృతి.



**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** ఈనెల 13న వరకట్న వేధింపులు భరించలేక క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతున్న కేసముద్రం మున్సిపాలిటీ జర్పీ తండాకు చెందిన వివాహిత లైలా మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ ఈర్య చిన్న కూతురు తేజావత్ లైలాను 2021 లో గిర్ని తండా కు చెందిన బానోత్ వినోద్ తో వివాహం జరిపించారు. వీరికి 2 సంవత్సరాల వయసున్న ఒక బాబు అశ్విన్ తేజ్ ఉన్నాడని, కొన్ని సంవత్సరాలుగా లైలాను అదనపు వరకట్నం తెమ్మని భర్త వినోద్, అత్త బానోత్ కమిలి, వినోద్ తాత బానోత్ రామకోటి వేదిస్తుండగా, వేధింపులు భరించలేక ఈ నెల 13 న లైలా ఎలుకల మందును మజా కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగి ఎవరికీ చెప్పకుండా ఉండి, మర్నాడు కడుపు నొప్పి వస్తుంటే తన భర్త వినోద్ కు ఫోన్ చేసి చెప్పగా అతను ఆమెను వెంటనే మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించాడు. లైలా పరిస్థితి దృష్ట్యా మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ లోని ధరణి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు లైలా పరిస్థితి సీరియస్ గా ఉందని చెప్పడంతో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ లోని నిమ్స్ కు తరలిస్తుండగా, మార్గమధ్యలో చనిపోయిందని, లైలా తండ్రి తేజావత్ ఈర్య ఇచిన దరఖాస్తు మేరకు వినోద్, కమిలి, రామకోటి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన ఏఎన్ఆర్ బృందం.

### ఘనంగా ఏఎన్ఆర్ జన్మదిన వేడుకలు.





**కేసముద్రం, సెప్టెంబర్ 20(పల్లె వెలుగు:**కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు జన్మదినం సందరరేగా మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మీ సాయి గార్డెన్ నందు శనివారం టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. అంతకముందు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసులు వాటితోపాటు పండ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అల్లం నాగేశ్వరరావు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరి, ఉన్నత పదవులు చేపట్టేలా భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా పెద్దలు, ప్రముఖులు, వారి అభిమానులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఏఎన్ఆర్ అభిమానులు, ప్రముఖులు, పాల్గొన్నారు.





## విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

### ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల, సెప్టెంబర్ 20:-** ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో చదివి నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రణయ్ బాబు, నితీష్ నాయక్‌లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మెడిసిన్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఏపీఆర్జేసీ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో ఇంటర్ కోర్సుతో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించారన్నారు. ప్రణయ్ బాబుకు తిరుపతి %ూం% మెడికల్ కళాశాల, నితీష్ నాయక్‌కు అనంతపూర్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందారన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలిసి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ కొరకు కలెక్టరేట్ రిజర్వ్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఐ. శ్రీదేవి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారిశాల దసరా మహోత్సవం విజయదశమి నాడు ఘనంగా కార్యక్రమాలు

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** ప్రొద్దుటూరు: పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల) లో రేపటి నుంచి దసరా మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక అమ్మవారిశాల లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబరు 3 వ తేదీ వరకు అమ్మవారిశాలలో దసరా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సందరరేగా తొలి రోజు సోమవారం 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే అమ్మవారిశాల నుండి కలశాలతో బయలుదేరి శివాలయంలో నవగంగ తీర్థములు, తెల్లాకుల శివయ్య గారి నగరేశ్వర స్వామి ఆలయం నుండి శ్రీ వాసవీ పురాణం తీసుకుని వస్తామని, ఈ క్రమంలో హర్యానా వారి భంభం భోలే అరోరా ప్రోగ్రామ్, భోపాల్ శివశక్తి డ్రమ్స్, కోదండ రామ కోలాట బృందం కళాకారులచే కోలాటం నిర్వహిస్తున్నామని వివరించారు. అదేవిధంగా 29వ తేదీ సోమవారం బిందెసేవ సందరరేగా చిక్ మంగలూరు వారి ప్రోగ్రామ్, అక్టోబర్ 2 విజయదశమి పర్వదినం సందరరేగా శమీ దర్శనానికి వాసవాంబ వెళ్లే సమయంలో పాలకొల్లు బ్యాండ్, కేరళా బ్యాండ్, కోదండ రామ కోలాట బృందం కళాకారులచే కోలాటం, రాత్రి డూప్స్, వేషధారులు, పాలకొల్లు బ్యాండ్, కేరళా బ్యాండ్, కాంతార ప్రోగ్రామ్, క్రాకర్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అక్టోబర్ 3 వ తేదీ వసంతోత్సవం సందరరేగా తప్పెట్లతో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొని వాసవీ మాత కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కోశాధికారి జాలాది పరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల,పల్లె వెలుగు:జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20:-** విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను కలెక్టర్ ఆవిష్కరించారు. లోగో ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల పద్ధతిని విశేషంగా అభినందిస్తూ, సమాజానికి కావలసిన మంచి నాయకులను తీర్చిదిద్దడంలో ఇది గొప్ప అడుగు అని తెలిపారు. కలెక్టర్ లోగో రూపకల్పన వెనుక ఉన్న ఆలోచనను తెలుసుకుని, అందులో ప్రతిబింబించిన భావాన్ని మెచ్చుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. పాఠశాల %ూ్రూ, ౕూ్రూ% చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి నాయకత్వ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు స్ఫూర్తిదాయక నాయకులుగా మారాలని ప్రోత్సహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కోసం నిర్వహించిన "%=శీశీఁ శీ ఔఱఅస్త్రం%" అనే థీమ్‌తో ప్రత్యేక లోగో డిజైన్ పోటీలో ఉత్తమ లోగోను ఆవిష్కరిస్తూ పోటీలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, పాఠశాలకు సిల్వర్ జూబిలీ సంవత్సర శుభారంభం సందరరేగా శుభాకాంక్షలు తెలుపుతూ విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. గెలివి సహదేవుడు, గెలివి రామక్రిష?, గెలివి శరత్, పాఠశాల మేనేజ్‌మెంట్ నుండి గెలివి శ్రీకాంత్, వశిష', శుభ శ్రీ, ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ, కోఆర్డినేటర్లు అమల, మౌనిక, వసంత్ కుమార్, ఉమైజా అఫియా తదితరులు.



## పర్లపాడు వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి...

### ప్రజలకు జరిగిన నష్టాన్ని గుర్తించి తక్షణమే నష్టపరిహారం అందించాలి...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...



**రాజుపాలెం సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:**స్థానిక పర్లపాడు గ్రామం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నీటిలో నిరసన తెలిపారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా రాజుపాలెం మండలం పర్లపాడు గ్రామం పై ప్రాంతాల నందు శుక్రవారం కురిసిన భారీ వర్షపాతానికి పర్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో శనివారం అర్ధరాత్రి మూడు గంటల సమయంలో అందరు నిద్రిస్తున్న సమయంలో ఎవరికి తెలియకుండా ఒక్కసారిగా భారీగా ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి చేరడం ద్వారా భారీగా ప్రజలు నష్టపోయారు వీటిలో ముఖ్యంగా గడ్డివాములు నీట మునిగాయి మేకలు బర్రెలు చనిపోవడం కొట్టుకుపోవడం కోళ్లు చనిపోవడం వల్ల భారీగా నష్టపోయారని వారు విమర్శించారు, అదేవిధంగా ఇండ్లలో నీళ్లు పడ్డం వల్ల బియ్యంతో సహా రకరకాల వంట సామాగ్రి నీటమునిగాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే వీటన్నిటి పైన జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న ఈ కాలనీవాసులను ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకొని ఈ ప్రాంత వాసులను ఆదుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వంశీ,బ్రహ్మం ,చిన్న సుబ్బయ్య, చెన్నకేశవ, సుధాకర్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు....



## లిటిల్ సిటిజన్ ప్రి స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు.



**కేసముద్రం, సెప్టెంబర్ 20( పల్లె వెలుగు:** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అమీనాపురం లోని లిటిల్ సిటిజన్ ప్రి స్కూల్ లో బతుకమ్మ ముందస్తు వేడుకలను శనివారం పాఠశాల కరస్పాండెంట్ రాయిలి శకుంతల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని విద్యార్థులకు తెలియజేస్తూ బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పండుగ వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, రజిత, స్రవంతి, శివాని, సౌజన్య, ప్రశాంతి, ఫర్జానా, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగే సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా శనివారం సేవ పక్వాడ మండల కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో గల ప్రాథమిక పాఠశాలలో పిల్లల ఆట స్థలంలో ఉండే వివిధ రకాల మొక్కలను డోజర్ సహాయంతో తొలగించి, చదును చేయించి అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల హెచ్ఎం భానుదేవ్ సింగ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో స్వఛ్భారత్ నిర్వహించి, రూ.6 వేల విలువ గల స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ మామూలు వ్యక్తి నుండి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ పాఠశాలలోని పిల్లలు కూడా కష్టపడి చదివి అంతటి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, జుజ్జురి వీరభద్రాచారి, మంగిశెట్టి నాగయ్య, సింగంశెట్టి మధుకర్, గాంతి వెంకట్ రెడ్డి, కంచ సురేందర్ పాఠశాల ఉపాధ్యాయులు మేరీ, ఏ ప్రణీత, ఎస్ అనిత, జ్యోతిశ్రీ, మేరీ వెన్నెల పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాలి.

**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ చేపట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 21 ఆదివారం ఉదయం 9:30 గంటలకు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ కు బస్సు యాత్ర చేరుకుంటుందని, మండలం లోని ఉద్యమకారులందరూ మండల కేంద్రానికి చేరుకొని బస్సుయాత్రని విజయవంతం చేయాలని కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల కోసం 250 గజాల నివాసస్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, బస్సు, రైలు ఫ్రీ పాసులు, కార్పొరేట్ వైద్యం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడంతో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు యాత్ర చేపట్టారని, ఉద్యమకారులు అందరు పాల్గొనాలన్నారు.

## ఘనంగా బతుకమ్మ ముందస్తు వేడుకలు.






**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం బతుకమ్మ ముందస్తు వేడుకలను కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి బతకమ్మలను చేత పట్టుకొని పాఠశాలకు వచ్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఆడుతూ నృత్యాలు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి.

### శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి.

### ప్రధాన రహదారులు మరమ్మతులు చేయడంతో పాటు నూతన రోడ్లకు ప్రతిపాదనలు పంపండి.

### పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్.



**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో అవసరమున్న నూతన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలపై ఆరా తీశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే ప్రధాన రహదారుల గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రజల అవసరాల మేరకు ఎక్కడ రోడ్లు అవసరం ఉన్నాయో వాటిని కూడా ప్రభుత్వానికి నివేదిక పంపాలని, గత ప్రభుత్వంలో ప్రజలకు అవసరం ఉన్న పనులు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క నూతన గ్రామపంచాయతీ భవన నిర్మించలేదని, కేవలం గిరిజనుల ఓట్ల కోసమే నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ గ్రామపంచాయతీలు సమస్యలకు కేరాఫ్ గా ఉన్నాయని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
ఆదివారం 21-09 -2025

## మహిళ ప్రాణాలను కాపాడిన మహానంది హెడ్ కానిస్టేబుల్ కిషోర్



**మహానంది సెప్టెంబర్ 20పల్లె వెలుగు:** ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఒక మహిళ ప్రాణాలను మహానంది హెడ్ కానిస్టేబుల్ కిషోర్ కాపాడారు.నంద్యాల నుండి మహానంది పోలీస్ స్టేషన్ కు విధుల్లో భాగంగా ఉదయం స్టేషన్ కు వస్తుండగా నంద్యాల చెరువు కట్ట వద్ద ఉన్న నాగుల కట్ట, పీ ఆర్ ఫ్రెస్ చికెన్ సెంటర్ సమీపంలో ఒక మహిళ అనుమానాస్పదంగా కొంత సమయం నుంచి తిరుగుతుందని ఒక వ్యక్తి అక్కడే ఉన్న స్పీడ్ బ్రేకర్ సమీపంలో మోటార్ సైకిల్ పై వస్తున్న హెడ్ కానిస్టేబుల్ ను గమనించి సమాచారం ఇచ్చారు.దీంతో గట్టిగా కేకలు వేసి ఆమెను ఆ ప్రయత్నం నుండి కానిస్టేబుల్ విరమింప చేశారు.మొదట ఆ మహిళ తాను నాగుల కట్ట వద్దకు దర్శనానికి వచ్చానని బొకాయించిన చివరకు నిజం ఒప్పుకున్నట్లు తెలిసింది.చివరకు ఆ మహిళ తాను భర్తతో గొడవపడి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవాలని వచ్చానని అన్నట్లు తెలుస్తుంది.వెంటనే ఆమె భర్తకు ఆమె ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో భర్త కూడా ఇంట్లో గొడవపడ్డ మాట వాస్తవమేనని ఇలాంటి ప్రయత్నానికి సాహసం చేస్తుందని నేను ఊహించలేదని తెలిపినట్లు తెలిసింది. ఆమె భర్త కూడా చెరువు చుట్టుపక్కల భార్య కోసం గత కొంతసేపటి నుంచి వెతికినట్లు తెలుస్తుంది.బాటసారికి,హెడ్ కానిస్టేబుల్ కు కాపాడినందుకు ఆమె భర్త కృతజ్ఞతలు తెలిపి తన భార్యను స్కూటీపై వెంట తీసుకెళ్లారు.

## నేడు నంద్యాలకు వెళ్లనున్న మహానందీశ్వర దంపతులు



**మహానంది సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** మహానందిలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర దంపతులు ఆదివారం నంద్యాలలోని బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయానికి వెళ్లనున్నారు.సాయంత్రం 4 గంటల నుంచి బయలుదేరుతారని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులు బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయానికి వెళ్లడం సంప్రదాయంగా వస్తుందన్నారు.ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయానికి వెళ్లనున్నట్లు వివరించారు.

## పచ్చదనం పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### మహానందిలో మొక్కలు నాటిన దేవస్థానం అధికారులు



**మహానంది,సెప్టెంబర్ 20పల్లె వెలుగు:):-** పచ్చదనం పరిశుభ్రత తోనే ఆరోగ్యమని ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డిలు అన్నారు. శనివారం ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మహానంది దేవస్థానం పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరిచారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,ఏజెన్సీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


## అరటి రైతులకు సిగతోక తెగులు పై అవగాహన




**మహానంది సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** గాజులపల్లె గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు అరటిలో సిగతోక తెగులు యాజమాన్యం పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ టి.హేమాద్రి హాజరై మాట్లాడుతూ అరటిలో సిగతోక తెగులు జులై నెల నుండి నవంబర్ నెల వరకు ఆశిస్తుందన్నారు.వాతావరణం లో తేమ ఎక్కువగా ఉండడం,పొలంలో సరైన మురుగు నీటి వసతి లేకపోవడం,పంట మార్పిడి చేయకుండా అరటి వేయడం వలన ఇది వస్తుందన్నారు.ఈ తెగులు మొదట చిన్న పసుపు రంగు మచ్చలతో ప్రారంభమై క్రమేపి బూడిద రంగులోకి మారి తెగులు సోకిన ఆకులు ఎండిపోయి మొక్కలకి వేలాడుతూ ఉంటాయన్నారు.వ్యాధి ఎక్కువగా ఉన్న తోటలలో వేసిన గెలలకు కాయలు చిన్నవిగా ఉండి నిల్వ ఉండవు.దీని నివారణకు పొలాలలో నీరు నిల్వ లేకుండా చేసుకొని, తెగులు సోకిన ఆకులను కోసి దూరంగా తీసుకెళ్లి కాల్చి వేయాలి.6నెలల లోపు తోటలలో ప్రొపైకానాజోలు ఏ1 మీ. లి., (లేదా )మాంకజబ్ 2.5 గ్రా (లేదా )టెబుకానాజోలు ం ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్ 1 గ్రా మందులలో ఏదయినా ఒక మందుకు కీలియోల్ మినరల్ ఆయిల్ ను 2.5మీ. లి. కలుపుకొని పిచికారీ చేసికోవాలి, పైన తెలిపిన మందులను15 వ్యవధిలో మార్చుకుంటూ పిచికారీ చేసుకోవాలని తెలిపారు.6 నెలల కంటే ఎక్కవ వయస్సు ఉన్న తోటలలో టేబుకానాజోలు ంట్రిఫ్లోక్సిస్ట్రోబిన్ ఏ1 మీ. లి. (లేదా ) క్లోరోతలోనిల్ ఏ2 గ్రా మందులలో ఏదయినా ఒక మందును కీలియోల్ మినరల్ ఆయిల్ 2.5 మీ. లి. కు కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సూచించారు. అరటి లో తామర పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8% యస్ ఎల్ ఏ0.50మీ. లి. మరియు జిగురు 1 మీ. లి కలుపుకొని పిచికారీ చేయడం వలన తామర పురుగులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఉద్యాన అధికారి బి. హరేంద్ర, గాజులపల్లె గ్రామ ఉద్యాన సహాయకురాలు పి.విశ్వదా,గాజులపల్లె, బసవపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు విజయవాడ ఉత్సవ్ ఆహ్వానం

### ఆహ్వాన పత్రిక అందజేసిన ఎంపీ కేశినేని శివనాథ్



**ఢిల్లీ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని చాటే విజయవాడలో సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే విజయవాడ ఉత్సవ్‌కు విచ్చేయాల్సిందిగా కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడును విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబుతో కలిసి ఆహ్వానించారు. ఢిల్లీ శనివారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయంలో ఆయన్ను కలిసి విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహిస్తూ, స్థానిక సంప్రదాయాల వైభవాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడం ఈ ఉత్సవ లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు.. సమాజంలోని ప్రతి వర్గాన్నీ కలుపుకుంటూ నిర్వహించే విజయవాడ ఉత్సవ్ కి ఖచ్చితంగా వస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి

### డయల్ 100 కాల్ సమాచారంతో అప్రమత్తమైన జేసీబీ సహాయంతో ప్రయాణికులను రక్షించిన ఎస్సై రామిరెడ్డి





**ఆళ్లగడ్డ(ఉయ్యాలవాడ) ప్రతినిధి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** శనివారం ఉదయం 05:00 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి పులివెందుల కు వెళ్తున్న పి ఆర్ ఎల్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె సమీపంలో భారీ వర్షాలు కారణంగా చెరువు నిండి రోడ్డు మీద నీటి ప్రవాహం ఎక్కువై వాగు మధ్యలో బస్సు ఆగిపోయింది. బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు మరియు చిన్న పిల్లలు ఉన్నారు . ప్రయాణీకులు వెంటనే డయల్ 100 కు కాల్ చేయగా ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి సమాచారం అందుకున్న వెంటనే తన సిబ్బందితో అక్కడికి వెళ్లి అందరినీ జేసీబీ మరియు ట్రాక్టర్ ల సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి ప్రయాణీకులను సురక్షితంగా బయటకు చేర్చి తరువాత క్రేన్ సహాయంతో బస్సును కూడా రోడ్డు మీదకు చేర్చారు. బస్సులో మొత్తం 24 మంది ప్రయాణికులు ఉన్నట్లు ప్రయాణీకులు అందరూ పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆలస్యం చేయకుండా ఫోన్ చేసిన వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన ఉయ్యాలవాడ పోలీసు వారికి మరియుఉయ్యాలవాడ మండల తాసిల్దార్ ప్రసాద్ బాబు చుట్టుపక్కల గ్రామస్తులందరికీ ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు.





## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో సమీక్ష సమావేశం




**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని పార్టీల ప్రతినిధులకు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఓటు హక్కు కోసం నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ టిడిపి సీనియర్ నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు శనివారం నాడు నంద్యాలలోని ఎస్పీ కార్యాలయంలో. నూతనంగా నంద్యాల జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సునీల్ షరాన్ ను కాకర్ల రమేష్ చౌదరి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి నవ నరసింహ స్వామి చిత్రపటాని అందజేసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసిన టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరికి థాంక్స్ తెలిపారు.

## వెంకటాపురం మండలంలో మావోయిస్టుల కరపత్రాల కలకలం.



**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:)** వెంకటాపురం చర్ల ప్రధాన రహదారి మండల పరిధిలోని, పాత్ర పురం, టేకులబోరు గ్రామాల మధ్యమావోయిస్టులు కరపత్రాలు వదిలి వెళ్లారు. ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వర కు మావోఇస్టు పార్టీ వ్యవస్థాపక వారోత్సవాలను, ఘనంగా జరుపుకోవాలని, విప్లవ ఉద్యమాన్ని కాపాడుకోవాలని, కగార్ ఆపరేషన్ ను విఫలం చేయాలని, కేంద్ర కమిటీ పేరుతో విడుదల చేశారు. కరపత్రాలు లో ఇంకా అనేక అంశాలను ప్రస్తావించారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు కరపత్రాలను తొలగించినట్లు సమాచారం.

## వెంకటాపురం విజన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు.

**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ ( పల్లె వెలుగు:)** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని, విజన్ స్కూల్‌లో శనివారం బతుకమ్మ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఈ పండుగను స్కూల్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాలకవర్గం సభ్యులు సమూహంగాజరిపారు.

**విద్యార్థులు పుష్పాలతో**అలంకరించిన బతుకమ్మలను తయారు చేసి, సాంప్రదాయ గీతాలతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. విద్యార్థులు బతుకమ్మ ఆవిర్భావం, దాని ప్రాధాన్యతపై చక్కటి ప్రసంగాలు ఇచ్చారు. పాఠశాల యాజ మాన్యం నుండి బాహుబలేంద్రుని వెంకటరామా రావు మాట్లాడుతూ, సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి," అని చెప్పారు. ఈ కార్యక్రమంకు విజేతలను సెలెక్ట్ చెయ్యడానికి, జడ్జెస్ గా అమరావతి అరుణ కొండూరి గీత, బచ్చు జ్యోత్స్న,గుర్రం స్వర్ణ పాల్గొన్నారు. మొదటి బహుమతి: పల్నాటి శాన్వి శ్రీ, 3వ తరగతి,రెండొవ బహుమతి చెన్నం శ్రీవల్లి మూడవ బహుమతి: తోట నిఖిత, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి విజన్ స్కూల్ కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.



## గంగమ్మ ఒడికి చేరిన బొడ్డెమ్మ.



**కేసముద్రం, సెప్టెంబర్ 20 పల్లె వెలుగు:**బతుకమ్మ పండుగ ముందు మహిళలందరూ పది రోజుల పాటు బొడ్డెమ్మ ను ఆడిన మహిళలు శనివారం చివరిరోజు బొడ్డెమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. కేసముద్రం మండలం కల్వల గ్రామంలో, ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మహిళలు బొడ్డెమ్మను నిమజ్జనం చేశారు.



## మహానందిలో పొంగిన వాగులు, నేల కొరిగిన భారీ వృక్షాలు

### మండలంలో 22.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు





**మహానంది,సెప్టెంబర్ 20పల్లె వెలుగు::-** మహానంది మండలంలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి ప్రవహించాయి.శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఏకదటిగా భారీ వాన కురిసింది.22.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి వర్షపు నీరు పాలేటి వాగులోకి చేరింది.దీనితో వాగు ఎంసీ ఫారం వద్ద వున్న నేల బ్రిడ్జిపై నుండి ఉదృతంగా ప్రవహిస్తుంది.మహానంది నుండి గాజులపల్లి వైపు వెళ్ళే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్డీ నాగేంద్రలు పాలేరు వాగు ఉధృతిని పరిశీలించారు.వాగు వద్ద ప్రమాదాలు జరగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి సిబ్బందితో పహారా నిర్వహించారు.మహానంది దేవస్థానం పాత కార్యాలయం వద్ద వున్న ఏళ్ల నాటి చింత వృక్షంతో పాటు ఆలయం వెనుకవైపు వున్న జీవి చెట్టు నేల కొరిగాయి.విద్యుత్ స్తంభాలు నేల కొరగడంతో ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేసి పనులను చేపట్టారు.

## చెక్కునత్తం హరిజనవాడలో సమస్యలు పరిష్కరిస్తాం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు: సెప్టెంబర్ 20 కుప్పం :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయితీ, చెక్కునత్తం హరిజనవాడలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో కుప్పం మండలం తహసిల్దారు, స్థానిక నాయకులు గ్రామంలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్కునత్తం హరిజనవాడలో సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి తెలిపారు. చెక్కునత్తం హరిజనవాడ గ్రామస్తులు చెక్కునత్తం మణి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, నాయకులు మునిరత్నం, బాలు, వెంకటాచలం, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం



**కొత్తపల్లి -పల్లె వెలుగు:** కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఈపంట సమగ్ర తనిఖీ చేయడం జరిగింది. ఈపంట ప్రక్రియను వేగవంతం చేయాలాని అన్నారు. రైతులు ఈపంట నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలి ఈపంట నమోదు ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారు అని తెలియచేసారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి. ప్రతి రైతుకి ఒక ఐడి వస్తుందని వీటి ద్వారా వివిధ పథకాలకు రైతులు అర్హులు అవుతారని తెలియజేశారు.ప్రతి రైతు కి ఐడి తప్పనిసరి అని తెలియచేసారు. కార్యక్రమంలో రైతుసేవ సిబ్బంది అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు

## వసతి గృహం నుంచి చెప్పకుండా వెళ్లిన మతిస్థిమితం లేని మహిళ

### ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలన్న మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి



**మహానంది సెప్టెంబర్ 20 పల్లె వెలుగు::-** మహానంది మండలం గోపవరం సమీపంలోని సెయింట్ ఆన్స్ దివ్యాంగ వయోజన వసతి గృహంలో ఉంటున్న 36 ఏళ్ల వయసు ఉన్న షేక్ ముబీనా శుక్రవారం ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్ళిపోయినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.కర్నూలు లోని మహబూబ్ బాష కుమార్తె అయిన షేక్ ముబీనాకు మతిస్థిమితం సరిగా లేదన్నారు.గత కొంతకాలం నుంచి గోపవరం సెయింట్ ఆన్స్ మనో వికాస్ కేంద్రంలో ఉంటుందని అన్నారు.ముబీనా వెళ్లే సమయంలో ఆకుపచ్చ,తెల్లటి రంగు కలిగిన చుడీదార్, గులాబీ రంగు చున్నీ ధరించిందన్నారు.ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మహానంది ఎస్సై సెల్: 9121101093 నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com